తరంగాలు

రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

94949 23460



ఎడిటర్ : రత్నం నాగరాజు

RNI . TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్

బుధవారం

15 అక్టోబర్ 2025

సంపుటి 57

సంచిక 3

పేజీలు 8

వెల రూ. 5.00

Epaper : WWW.tharangalu.comEpa

Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna


## విశాఖలో గూగుల్ ఏఐ సెంటర్

- సుందర్ పిచాయ్ పోస్టుకు బదులిచ్చిన ప్రధాని మోదీ

- విశాఖపట్నంలో గూగుల్ ఏఐ హబ్ ఏర్పాటు
- సుమారు 15 బిలియన్ డాలర్ల భారీ పెట్టుబడి
- భారత్‌లో ఇదే గూగుల్ అతిపెద్ద పెట్టుబడి
- గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ ప్రకటనపై ప్రధాని మోదీ హర్షం
- 'వికసిత భారత్'కు ఇది ఊతమిస్తుందన్న ప్రధాని
- అదానీకానెక్స్, ఎయిర్‌టెల్‌తో కలిసి నిర్మాణం



వివరాలు 2 లో..



## సంక్షేమ వసతి గృహాల్లో సౌకర్యాల కల్పనకు

# 60 కోట్ల నిధులు విడుదల

తరంగాలు, డెస్క్ అక్టోబర్ 14 : బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ వసతి గృహాలలో అత్యవసర పనులకు తెలంగాణ ప్రభుత్వం 60 కోట్ల రూ-పాయలను విడుదల చేసింది. ఈ మొత్తాన్ని ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి కేటాయించింది. ఆయా హాస్టళ్లలో డైట్ ఛార్జీలు, తాత్కాలిక సిబ్బంది జీతాలు, హాస్టళ్లలో మోటార్ల మరమ్మతులు, ఇతర అత్యవసర పనులకు వినియోగించుకోవాల్సి ఉంటుందని సూచించింది. ఈ మొత్తంతో కూడిన చెక్కులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. ఆయా శాఖల సీనియర్ అధికారులకు అందజేశారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ గృహాలు, విద్యా సంస్థలపై ఆయన ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలోని సంక్షేమ హాస్టళ్లపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, హాస్టళ్లలో ఉంటున్న విద్యార్థులు, బోధన, బోధనేతర సిబ్బంది ఫేషియల్ రికగ్నిషన్ ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. పూర్తి స్థాయి డేటా, జవాబుదారీతనం ఉండాలని చెప్పారు. ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు చేశారు. విద్యార్థులకు అందించే ఆహారం నాణ్యతను తెలుసుకోవడానికి ప్రత్యేకంగా యాప్‌ను ఉపయోగించాలని, విద్యార్థులకు సరైన పోషకాలతో కూడిన నాణ్యమైన, పోషకాహారం అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. హాస్టల్ విద్యార్థులకు యూనిఫాం, పుస్తకాలు సకాలంలో సక్రమంగా అందేలా సీనియర్ అధికారులు చూసుకోవాలని, హాస్టళ్లలో ఉన్న సౌకర్యాలు, ఇతర వసతులు, వాటి నిర్వహణకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని ఎప్పటికప్పుడు డాష్‌బోర్డ్‌లో అప్‌లోడ్ చేయాలని రేవంత్ రెడ్డి ఆదేశించారు. హాస్టల్ విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ప్రతి జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ వైద్య కళాశాలలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, ఏరియా ఆసుపత్రులను హాస్టళ్లతో...

2


ప్రియమైన కస్టమర్లకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, శేరిలింగంపల్లి ప్రజలకు

13 వ వార్షికోత్సవ మరియు దీపావళి శుభాకాంక్షలు

13th ANNIVERSARY

SPECIAL OFFERS

బిర్యాని ఐటమ్స్‌కు కూల్‌డ్రింక్స్ ఫ్రీ

నాన్‌వెజ్ కర్రీస్‌కి చపాతీలు ఫ్రీ

Note: Offer Validity From 10-10-2025 to 17-10-2025

MRCB®

TAKE AWAY - EAT AWAY

NON-VEG SUPER MARKET

చందానగర్

మావద్ద: ఆర్గానిక్ ఫుడ్ ఐటమ్స్ కూడా లభించును.

Beside Lingampally Bus Stop Main Road, CHANDANAGAR, Hyd-50.

For More Details Contact : 9697979745

T.S. RAO-8686864445 | M.M. RAO-8341954828


## పాపను ఎత్తుకొని డ్యాన్స్, సెలూన్ షాప్‌లో కటింగ్

## ప్రచారంలో మల్లారెడ్డి జోరు



- జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో మల్లారెడ్డి వినూత్న ప్రచారం
- చాయ్ దుకాణంలో టీ అందించిన మల్లారెడ్డి, ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి
- ఓటర్లకు గ్యారంటీ కార్డును అందించిన మల్లారెడ్డి

▸ 2

## మావోయిస్టు పార్టీకి గట్టి ఎదురుదెబ్బ..

### - అగ్రనేత వేణుగోపాల్ లొంగుబాటు

- పోలీసులకు లొంగిపోయిన కేంద్ర కమిటీ సభ్యుడు వేణుగోపాల్ రావు
- ఆయనతో పాటు మరో 60 మంది కూడా లొంగుబాటు
- మహారాష్ట్రలోని గడ్చిరోలిలో పోలీసుల ఎదుట హాజరు

▸ 2







## మాగంటి సునీతది

# ఆర్టిఫిషియల్ ఏడుపు

### - పొన్నం ప్రభాకర్

- కేటీఆర్ ఒత్తిడి మేరకు సునీత వేదిక మీద ఏడ్చారన్న పొన్నం
- అందరి ముందు ఏడవమని చెప్పే కేసీఆర్ రాజకీయం చాలా దుర్మార్గమన్న మంత్రి
- ఆడకూతురు కన్నీళ్లను కూడా బీఆర్ఎస్ వదలడం లేదన్న తుమ్మల

తరంగాలు, డెస్క్ అక్టోబర్ 14 : జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది. నిన్న రహమత్ నగర్‌లో పార్టీ కార్యకర్తల సమావేశంలో వేదికపై మాట్లాడిన బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత తన భర్తను గుర్తు చేసుకొని ఉద్వేగానికి లోనయ్యారు. ఆమె కంటతడి పెట్టారు. ఆమె వేదికపై కన్నీరు కార్చడంపై కాంగ్రెస్ నేతలు విమర్శలు గుప్పిస్తున్నారు. మాగంటి సునీతను ఏడవమని ఆ పార్టీ అగ్ర నాయకులే చెప్పి ఉంటారని మంత్రి పొన్నం ప్రభాకర్ అనుమానం వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో జరిగిన బూత్ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కేటీఆర్ ఒత్తిడి మేరకు మాగంటి సునీత వేదికపై ఏడ్చారని, ఇది తనకు చాలా ఆశ్చర్యం వేసిందని అన్నారు. అందరి ముందు మైక్ పట్టుకుని ఏడవమని చెప్పే...

2

# విశాఖలో గూగుల్ ఏఐ సెంటర్

## - సుందర్ పిచాయ్ పోస్టుకు బదులిచ్చిన ప్రధాని మోదీ

మొదటిపేజీ తరువాయి..

తరంగాలు, డెస్క్ అక్టోబర్ 14 : ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నంలో టెక్ దిగ్గజం గూగుల్ తన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) హబ్‌ను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించడంపై ప్రధాని నరేంద్ర మోదీ హర్షం వ్యక్తం చేశారు. ఇది 'వికసిత భారత్' నిర్మాణ దార్శనికతకు అనుగుణంగా ఉందని ఆయన అన్నారు. ఈ ప్రాజెక్టుపై గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్'లో చేసిన పోస్టుకు ప్రధాని మోదీ మంగళవారం బదులిచ్చారు.

"చైతన్యవంతమైన నగరం విశాఖపట్నంలో గూగుల్ ఏఐ హబ్ ప్రారంభించడం పట్ల చాలా సంతోషంగా ఉంది" అని ప్రధాని తన పోస్టులో పేర్కొన్నారు. గిగావాట్-స్థాయి డేటా సెంటర్ మౌలిక సదుపాయాలతో కూడిన ఈ భారీ పెట్టుబడి, సాంకేతికతను అందరికీ అందుబాటులోకి తీసుకురావడంలో శక్తివంతమైన చోదకశక్తిగా నిలుస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఇది 'అందరికీ ఏఐ'ని అందిస్తుందని, పౌరులకు అత్యాధునిక సాధనాలను అందుబాటులోకి తెస్తుందని తెలిపారు. తద్వారా మన డిజిటల్ ఆర్థిక వ్యవస్థ బలోపేతమై, ప్రపంచ టెక్నాలజీ లీడర్‌గా భారత్ స్థానం సుస్థిరవంవుతుందని ప్రధాని మోదీ అన్నారు.

అంతకుముందు, ప్రధాని మోదీతో మాట్లాడటం గొప్ప అనుభూతినిచ్చిందని సుందర్ పిచాయ్ తెలిపారు. "విశాఖపట్నంలో గూగుల్ మొట్టమొదటి ఏఐ హబ్ ఏర్పాటు ప్రణాళికలను ఆయనతో పంచుకున్నాం. ఇది ఒక చరిత్రాత్మక అభివృద్ధి" అని పిచాయ్ పేర్కొన్నారు. ఈ హబ్‌లో గిగావాట్-స్థాయి కంప్యూట్ సామర్థ్యం, కొత్త అంతర్జాతీయ సబ్‌సీ గేట్‌వే, భారీ ఇంధన మౌలిక సదుపాయాలు ఉంటాయని ఆయన వివరించారు. దీని ద్వారా తమ అత్యాధునిక టెక్నాలజీని భారతీయ సంస్థలకు, వినియోగదారులకు అందించి, దేశవ్యాప్తంగా ఏఐ ఆవిష్కరణలను వేగవంతం చేస్తామని తెలిపారు.

ఈ ప్రాజెక్టు కోసం గూగుల్ రాబోయే ఐదేళ్లలో (2026-2030) సుమారు 15 బిలియన్ డాలర్లు పెట్టుబడిగా పెట్టనుంది. భారత్‌లో గూగుల్ పెడుతున్న అతిపెద్ద పెట్టుబడి ఇదే కావడం విశేషం. అదానీకానెక్స్, ఎయిర్‌టెల్ వంటి ప్రముఖ భాగస్వాములతో కలిసి ఈ డేటా సెంటర్ క్యాంపస్‌ను నిర్మించనున్నారు. ఢిల్లీలో జరిగిన 'భారత్ ఏఐ శక్తి' కార్యక్రమంలో ఈ ప్రకటన చేశారు. విశాఖలో ఏర్పాటు చేయబోయే ఈ ఏఐ హబ్, భారతదేశ డిజిటల్ భవిష్యత్తులో ఒక మైలురాయి లాంటిదని గూగుల్ క్లౌడ్ సీఈఓ థామస్ కురియన్ అన్నారు.

## పాపను ఎత్తుకొని డ్యాన్స్, సెలూన్ షాప్‌లో కటింగ్

# ప్రచారంలో మల్లారెడ్డి జోరు

మొదటిపేజీ తరువాయి..

తరంగాలు న్యూస్ / డెస్క్ (అక్టోబర్ 14) : జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నేపథ్యంలో ప్రచారం ఊపందుకుంది. నిన్నటి నుంచి నామినేషన్ ప్రక్రియ షురూ అయింది. ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు తమ అభ్యర్థులను ఇదివరకే ప్రకటించాయి. బీజేపీ అభ్యర్థిని ప్రకటించాల్సి ఉంది. బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత తరఫున ఆ పార్టీకి చెందిన మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, సీనియర్ నాయకులు ప్రచారం చేస్తున్నారు.

మాజీ మంత్రి మల్లారెడ్డి, ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి నియోజకవర్గంలో వినూత్నంగా ప్రచారం నిర్వహించారు. ఒక చాయ్ దుకాణంలో వారు టీ అందించి ఓటర్లను ఆకర్షించారు. మల్లారెడ్డి ప్రచారం సందర్భంగా సందడి చేశారు. ఒక సెలూన్‌లో హెయిర్ కట్ చేస్తూ ఓటు అభ్యర్థించారు. మరోచోట పాపను ఎత్తుకుని డ్యాన్స్ చేశారు.

కాంగ్రెస్ గ్యారెంటీ కార్డుకు వ్యతిరేకంగా తీసుకువచ్చిన బాకీ కార్డును మల్లారెడ్డి ఓటర్లకు అందించారు. ఎన్నికలకు ముందు ఎన్నో హామీలు ఇచ్చిన కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక వాటిని నెరవేర్చడం లేదని ఆరోపిస్తూ బీఆర్ఎస్ ఈ బాకీ కార్డును విడుదల చేసింది. "కారు గుర్తుకే మన ఓటు, కేసీఆర్ నాయకత్వం వర్ధిల్లాలి, మాగంటి సునీత నాయకత్వం వర్ధిల్లాలి" అంటూ నినాదాలు చేస్తూ బీఆర్ఎస్ కార్యకర్తలు జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ప్రచారం సాగించారు.



# మాగంటి సునీతది ఆర్టిఫిషియల్ ఏడుపు

## - పొన్నం ప్రభాకర్

మొదటిపేజీ తరువాయి..

రాజకీయం చాలా దుర్మార్గమైనదని అన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వర రావు కూడా సంచలన వ్యాఖ్యలు చేశారు. ఒక ఆడకూతురు కన్నీళ్లను కూడా బీఆర్ఎస్ వదిలిపెట్టేలా లేదని ఆయన అన్నారు. అలాంటి మార్గంలో అధికారంలోకి రావాలని, ఈ రాష్ట్రాన్ని గతంలో వలె దోచుకోవాలని చూస్తున్నారని విమర్శించారు. అంతకుముందు, పొన్నం ప్రభాకర్ మీడియాతో మాట్లాడుతూ, మాగంటి సునీత ఏడిచే విధానం చూస్తుంటే, పార్టీ నాయకుల సూచనతోనే కృత్రిమ ఏడుపుగా కనిపిస్తోందని అన్నారు. ఆమె పట్ల తమకు సానుభూతి ఉన్నప్పటికీ, రాజకీయాలు వేరు అన్నారు. వేదికలపై, రాజకీయ ప్రసంగాల మధ్య సానుభూతి ఓట్ల కోసం కన్నీళ్లు పెట్టాలనుకోవడం సరికాదని అన్నారు. ఈ డ్రామా అంతా సినిమాల్లో చూసినట్లుగా ఉందని ఆయన అన్నారు.



# కిషన్ రెడ్డి గారూ... ఎన్ని ఓట్లతో ఓడిపోతారు?

## - మీ గౌరవం ప్రమాదంలో ఉంది : రాజాసింగ్

తరంగాలు, డెస్క్ అక్టోబర్ 14 : కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని లక్ష్యంగా చేసుకుని గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ మరోసారి తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో పోటీ చేస్తే ఎన్ని ఓట్ల తేడాతో ఓడిపోతారని కిషన్ రెడ్డిని ఆయన సూటిగా ప్రశ్నించడం పార్టీ వర్గాల్లో కలకలం రేపింది.

కిషన్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న సికింద్రాబాద్ పార్లమెంట్ సెగ్మెంట్ పరిధిలోనే జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గం ఉందని రాజాసింగ్ గుర్తుచేశారు. "కిషన్ రెడ్డి గారూ, జూబ్లీహిల్స్‌లో మీరు బీఆర్ఎస్‌ను గెలిపిస్తారా లేక కాంగ్రెస్‌ను గెలిపిస్తారా? అని ప్రజలు సోషల్ మీడియాలో ప్రశ్నిస్తున్నారు. ఇది మీ గౌరవానికి సంబంధించిన విషయం" అని రాజాసింగ్ వ్యాఖ్యానించారు.



అంతటితో ఆగకుండా, "ఒకవేళ మీరు భారీ ఓట్ల తేడాతో ఓటమి పాలైతే కేంద్రంలోని పెద్దల ముందు మీ ముఖం ఎలా చూపిస్తారు? ఈ విషయం గురించి కొంచెమైనా ఆలోచించారా?" అని విమర్శించారు. తనపై వ్యక్తిగత కక్ష సాధింపు చర్యలు జరుగుతున్నాయని ఆరోపిస్తూ, "నన్ను నాశనం చేసి బయటకు పంపించారు. ఏదో ఒక రోజు మీరు కూడా కచ్చితంగా వెళ్తారు" అంటూ కిషన్ రెడ్డిపై రాజాసింగ్ సంచలన ఆరోపణలు చేశారు. గత కొంతకాలంగా కిషన్ రెడ్డి, రాజాసింగ్ మధ్య మాటల యుద్ధం కొనసాగుతున్న విషయం తెలిసిందే. తాజా వ్యాఖ్యలతో వీరి మధ్య ఉన్న విభేదాలు మరోసారి స్పష్టంగా బయటపడ్డాయి.

# మావోయిస్టు పార్టీకి గట్టి ఎదురుదెబ్బ.. అగ్రనేత వేణుగోపాల్ లొంగుబాటు



మొదటిపేజీ తరువాయి..

తరంగాలు, డెస్క్ అక్టోబర్ 14 : మావోయిస్టు పార్టీకి అత్యంత కీలకమైన కేంద్ర కమిటీ, పొలిట్‌బ్యూరోలో సభ్యుడిగా ఉన్న అగ్రనేత మల్లోజుల వేణుగోపాల్ రావు అలియాస్ సోనూ పోలీసులకు లొంగిపోయారు. మహారాష్ట్రలోని గడ్చిరోలిలో ఆయన తన అనుచరులు 60 మందితో కలిసి పోలీసుల ఎదుట లొంగిపోవడం దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. ఈ పరిణామం మావోయిస్టు ఉద్యమానికి ఊహించని షాక్‌గా విశ్లేషకులు భావిస్తున్నారు.


గత కొంతకాలంగా పార్టీ అనుసరిస్తున్న విధానాలతో వేణుగోపాల్ తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లు తెలుస్తోంది. విప్లవోద్యమాన్ని విజయవంతం చేయాలంటే ప్రజల్లోకి బహిరంగంగా వెళ్లడమే సరైన మార్గమని ఆయన భావించినట్లు సమాచారం. ఇదే విషయంపై పార్టీకి ఆయన రాసిన ఓ లేఖ తీవ్ర కలకలం రేపింది. కొన్ని రోజుల క్రితం, దివంగత మావోయిస్టు నేత, తన సోదరుడైన మల్లోజుల కోటేశ్వరరావు (కిషన్‌జీ) పేరుతో రాసిన మరో లేఖలో కూడా ఆయన తన అసంతృప్తిని వెళ్లగక్కినట్లు తెలిసింది.

ఈ నేపథ్యంలోనే తాను పార్టీ నుంచి శాశ్వతంగా వైదొలగుతున్నట్లు వేణుగోపాల్ ప్రకటించారు. కొన్ని అనివార్య కారణాల వల్ల పార్టీలో ఇకపై కొనసాగలేనని స్పష్టం చేస్తూ ఆయన మావోయిస్టు పార్టీని వీడారు. ఈ ప్రకటన చేసిన కొన్ని రోజులకే, తన అనుచరులతో కలిసి గడ్చిరోలి పోలీసుల ఎదుట ఆయన లొంగిపోవడం గమనార్హం. ఆయన లొంగుబాటుకు దారితీసిన కచ్చితమైన కారణాలపై పోలీసులు ఆరా తీస్తున్నారు.

# భర్తను తలుచుకుని కంటతడి పెట్టిన జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత

మొదటిపేజీ తరువాయి..

తరంగాలు న్యూస్ / డెస్క్ (అక్టోబర్ 13) జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత తన భర్త మాగంటి గోపీనాథ్‌ను తలుచుకుని కంటతడి పెట్టారు. రహమత్‌నగర్‌లో జరిగిన నియోజకవర్గం కార్యకర్తల సమావేశంలో వేదికపై ఆమె ప్రసంగిస్తూ ఉద్వేగానికి లోనయ్యారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని ప్రజలు తమ కుటుంబాన్ని సొంత కుటుంబంగా భావిస్తున్నారని ఆమె అన్నారు. ఆమె ప్రసంగిస్తుండగా అభిమానులు 'జై గోపీనాథ్' అంటూ నినాదాలు చేశారు. "గోపన్న అంటేనే జనం.. జనం అంటేనే గోపన్న. జూబ్లీహిల్స్ నియోజకవర్గ ప్రజలను గోపీనాథ్ కుటుంబ సభ్యులుగా భావించేవారు. ఈరోజు ఆయన కోసం కుటుంబం తరలి వచ్చింది. ఆయన పైనుండి చూస్తూనే ఉంటారు. మనమందరం కలిసి గోపీనాథ్ ఆశయాలను ముందుకు తీసుకువెళదాం. నన్ను మీ ఇంటి ఆడబిడ్డగా భావించండి. గోపీనాథ్ ప్రజల సమస్యలను తన సమస్యలుగా భావించేవారు" అని ఆమె పేర్కొన్నారు.



# ఇది దళితుల సమస్య..

## - ఐపీఎస్ పూరన్ కుమార్ మృతిపై రాహుల్ సంచలన వ్యాఖ్యలు

తరంగాలు, డెస్క్ అక్టోబర్ 14 : ఇటీవల ఆత్మహత్య చేసుకున్న ఐపీఎస్ అధికారి పూరన్ కుమార్ మృతి వెనుక ప్రభుత్వ వివక్ష ఉందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్ర ఆరోపణలు చేశారు. హర్యానాలో పూరన్ కుమార్ నివాసానికి వెళ్లిన ఆయన, కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పూరన్ కుమార్ మరణం కేవలం ఒక కుటుంబానికి సంబంధించిన విషయం కాదని, ఇది దళితుల సమస్య అని వ్యాఖ్యానించారు.

ప్రభుత్వం ఆయనపై ప్రణాళికాబద్ధంగా వివక్ష చూపిందని, ఆయన మనోధైర్యాన్ని దెబ్బతీసి కెరీర్‌ను నాశనం చేసిందని రాహుల్ ఆరోపించారు. ఈ విషయంలో ప్రధాని నరేంద్ర మోదీ, హర్యానా ముఖ్యమంత్రి నాయబ్ సింగ్ సైనీ తక్షణమే స్పందించాలని ఆయన డిమాండ్ చేశారు. బాధితులకు న్యాయం చేస్తామని ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో, నిష్పక్షపాత విచారణ జరిపించడంలో సీఎం సైనీ పూర్తిగా విఫలమయ్యారని ఆయన విమర్శించారు.



చనిపోయిన తర్వాత కూడా తన భర్తకు సరైన గౌరవం దక్కలేదని పూరన్ కుమార్ భార్య తనతో చెప్పినట్లు రాహుల్ గాంధీ వెల్లడించారు. ఈ ఘటనపై ప్రభుత్వం బాధ్యత వహించాలని ఆయన స్పష్టం చేశారు. కాగా, ఐపీఎస్ అధికారి పూరన్ కుమార్ ఈ నెల 7న తన సర్వీస్ రివాల్వర్‌తో కాల్చుకుని ఆత్మహత్యకు పాల్పడిన సంగతి తెలిసిందే. ఈ ఘటనపై రాజకీయంగా దుమారం రేగుతోంది.

# మృతుల కుటుంబాలకు చేయూతనిచ్చిన పట్టపురి విజయ్ గౌడ్





జఫర్గడ్ ప్రతినిధి, అక్టోబర్ 14, తరంగాలు మండల కేంద్రంలో ఇటీవల మరణించిన నీలం రామచంద్రు, భాషబోయిన అంజయ్యల కుటుంబాలను రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి & స్థానిక శాసన సభ్యులు కడియం శ్రీహరి ఆదేశానుసారం కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు పట్టపురి విజయ్ గౌడ్ మంగళవారం పరామర్శించి, వారికి సాయంగా బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు తాటికాయల రాజేందర్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కుక్కల సారంగం,వడ్డెగూడెం గ్రామ శాఖ అధ్యక్షుడు మంచాల అనిల్,టౌన్ అధ్యక్షుడు సత్యనారాయణ , మాజీ ఉప సర్పంచ్ నంచర్ల లత,యాదగిరి,మాజీ ఎంపీటీసీ ఇల్లందుల స్రవంతిమొగిలి,కన్నా సోమశేఖర్, కాల్వ సారంగం, నర్సింగం ఉన్నారు

# నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యుడు మున్సిపల్ మాజీ చైర్మన్ సోదా రామకృష్ణ



పరకాల అక్టోబర్ 14 తరంగాలు : మంగళవారం రోజున పరకాల మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్ రెడ్డి తల్లి కీ,,శే,, రంగమ్మ 5వ రోజు కార్యక్రమంలో పాల్గొని చిత్రపటానికి నివాళులర్పించిన పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు మున్సిపల్ మాజీ చైర్మన్ సోదా రామకృష్ణ, ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ కౌన్సిలర్స్ నల్లెల్ల అనిల్ కుమార్, ఏకు రాజు, దామెర మొగిలి, చందుపట్ల రాజేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు బొచ్చు జెమిని తదితరులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ జిల్లా డిసిసి అధ్యక్ష పదవీ కి వెన్నం శ్రీకాంత్ రెడ్డి దరఖాస్తు



మహబూబాబాద్, అక్టోబర్. 14, తరంగాలు: మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష పదవీ కి సంగతాన్ సృజన్ అభియాన్ కమిటీ సభ్యులుకు వెన్నం శ్రీకాంత్ రెడ్డి దరఖాస్తు చేశారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో ఏఐసీసీ అబ్జర్వర్ దేభాశిశ్ పట్నాయక్ కు దరఖాస్తు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆవేజ్, మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ మురళీ నాయక్, షాదనగర్ శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్ , జువ్వాడి ఇంద్రరావు,కాంగ్రెస్ జిల్లా పార్టీ అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి,టౌన్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, అనుబంధ సంస్థల నాయకుల,యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు,అందరూ పాల్గొన్నారు.

# పోషణ్ అభియాన్ పోషణ మాసం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మురళి నాయక్

- గర్భిణీ బాలింతలు పిల్లలు తీసుకోవలసిన జాగ్రత్తలు సూచించిన సిడిపిఓ శిరీష





కేసముద్రం, మహబూబాబాద్, ప్రతినిధి, అక్టోబర్. 14, తరంగాలు : కేసముద్రం మున్సిపాలిటీ కేంద్రంలోని రైతు వేదిక నందు ఐసిడిఎస్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయించిన మేరకు పోషణ మాసం కార్యక్రమం ఉమ్మడి కేసముద్రం మండలంలోని నాలుగు క్లస్టర్ల ను కలిపి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ పాల్గొని మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు, బాలింతలు, పిల్లలు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి చెప్పడం జరిగింది. గర్భిణీ స్త్రీ పేరు నమోదు చేసిన నాటినుండి పోషణ గురించి వివరిస్తూ ఏ సమయానికి ఏ టీకాలు తీసుకోవాలో గర్భిణీ స్త్రీలలో రక్తహీనత సమస్య రాకుండా గర్భిణీ స్త్రీలు నార్మల్ డెలివరీ అయ్యేటట్లుగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో డెలివరీ అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలని, పిల్లలు జన్మించి తర్వాత వారికి పోలియో,ఇతర టీకాలు సరియైన సమయానికి ఇప్పించే విధంగా చర్యలు తీసుకోవాలని పోలియో రహిత ఆరోగ్య తెలంగాణ ఏర్పాటు అయ్యే దిశగా పని చేయాలని, 18 సంవత్సరాలు నిండకుండా బాల్యవివాహాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా చైల్డ్ లేబర్ యాక్ట్ ప్రకారంగా చిన్న పిల్లలను పనిలో ఉండకుండా బడిలో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా ఆడపిల్లలకు జన్మనిచ్చిన తల్లిదండ్రులు విక్రయించకుండా, అబార్షన్లు చేసుకోకుండా చూడాలని, ఆడపిల్లలను సంరక్షించే విధంగా చూడాలన్నారు. అదేవిధంగా సిడిపిఓ శిరీష మాట్లాడుతూ... ప్రభుత్వం ఇస్తున్నటువంటి గర్భిణీ స్త్రీలకు, పిల్లలకు సంబంధించిన గుడ్లు, పాలు, పప్పు దినుసులు, బాలామృతం వారికి అందే విధంగా చూడాలని, 1000 రోజుల ప్రాముఖ్యత గురించి, పిల్లలను వంగవీటి వాడి కేంద్రాలకు పంపించేలా చూడాలని అదేవిధంగా పరిశుభ్రతను నేర్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస రావు, కేసముద్రం పిహెచ్సి డాక్టర్, ఏవో వెంకన్న, జిల్లా ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు, ఆర్టిఏ మెంబర్ రావుల మురళి, బండారు వెంకన్న, దస్రు నాయక్, బండారు దయాకర్, గంజి శ్రీనివాస్, అంగన్వాడి సూపర్వైజర్లు దుర్గ, ప్రేమ జ్యోతి, విజయ, పద్మావతి అంగన్వాడీ టీచర్లు, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడం కోసం సంఘటన్ సృజన్ అభయాన్

- జిల్లా అధ్యక్షుల ఎన్నిక పారదర్శకం గా జరుగుతుంది
- పరకాల పట్టణంలోని లలిత కన్వెన్షన్ హాల్లో జరిగిన సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమంలో పాల్గొన్న ఏఐసిసి, పిసిసి పరిశీలకులు





పరకాల అక్టోబర్ 14 తరంగాలు : మంగళవారం పరకాల పట్టణంలోని "లలిత కన్వెన్షన్ హాల్" నందు పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన"సంఘటన్ సృజన్ అభియాన్ – ఏఐసిసి, పిసిసి పరిశీలకులతో" పరకాల నియోజకవర్గ స్థాయి కాంగ్రెస్ పార్టీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పరిశీలకులుగా ఏఐసీసీ అబ్జర్వర్ నవజ్యోతి పట్నాయక్, వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య, హనుమకొండ జిల్లా అధ్యక్షుడు, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వరంగల్ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, టీపీసీసీ ఉపాధ్యక్షుడు దొమ్మటి సాంబయ్య, పిసిసి కో ఆర్డినేటర్ ఆదర్శ్ జైస్వాల్, అబ్జర్వర్ లుగా దుర్గం భాస్కర్, మసూద్, రేణుక పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏఐసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే నేతృత్వంలో పార్లమెంట్ ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో గుజరాత్ వేదికగా ప్రారంభమైన కాంగ్రెస్ సంఘటన్ శ్రియన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా దేశ వ్యాప్తంగా నూతన డీసీసీ డిస్ట్రిక్ట్ కాంగ్రెస్ కమిటీ ఎంపిక ప్రక్రియ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల అభిప్రాయం మేరకు ఉంటుందని అన్నారు. సంఘటన్ సృజన్ అభియాన్' కార్యక్రమం ద్వారా క్షేత్ర స్థాయిలో కాంగ్రెస్ నాయకులు,పార్టీ ప్రతినిధుల అభిప్రాయాలతోనే డీసీసీ అధ్యక్షుడి నియామకంపై ఏఐసీసీ నేతృత్వంలో టీపీసీసీ ఆధ్వర్యంలో తుది నిర్ణయం తీసుకుంటుందని అన్నారు. బ్లాక్ స్థాయిలో నేతల అభిప్రాయంతో పాటు నియోజకవర్గ స్థాయిలో సమావేశాలు నిర్వహించి అందరి అభిప్రాయం తీసుకుని ఏఐసీసీ కి అందచేస్తారని అన్నారు. ఏఐసీసీ అగ్రనాయకులు అన్ని కోణాల్లో ఆలోచించి అధ్యక్షుడి నియామకం పై నిర్ణయం తీసుకుంటారని వివరించారు. కింది స్థాయిలో నాయకులు కార్యకర్తల అభిప్రాయం మేరకు అధ్యక్షుడిని నిర్ణయించడం శుభ పరిణామమన్నారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసిన కార్యకర్తలు, నాయకులకు తప్పకుండా పదవులు వస్తాయని అన్నారు. అనంతరం నియోజకవర్గం లోని మండలాల నుంచి నాయకుల అభిప్రాయాలను నేతల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు మండల స్థాయి నాయకులు గ్రామస్థాయి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వైరాలో ఆరోగ్య కేంద్రం వాహనాలు తనిఖీ



తరంగాలు వైరా అక్టోబర్ 14 : ఖమ్మం జిల్లా వైరా మండల కేంద్రంలో ఉన్న 108,1962,102, అంబులెన్స్ వాహనాలను ఈఎంఈ ఎమర్జెన్సీ మేనేజ్మెంట్ ఎగ్జిక్యూటివ్ ఆవులూరి, దుర్గాప్రసాద్ తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాహనాల పనితీరు రోజువారి కేసుల సంఖ్య, మరియు రికార్డులను పరిశీలన చేసినట్లు వారి పేర్కొన్నారు, వన్ జీరో ఎయిట్, ఉద్యోగులు ఎమర్జెన్సీని సమయంలో గోల్డెన్ అవర్స్ కచ్చితంగా పాటించాలని వారు వెల్లడించారు. ఈ కాకిములోని పైలట్ నల్లమల వీరభద్రం, వి ఎం టి, ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ గొల్లమండల కృష్ణ, 1962 సిబ్బంది వెటర్నరీ డాక్టర్ సౌమ్య మురళి కెప్టెన్ సతీష్ సలీం మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# సింథటిక్ ట్రాక్,ఓపెన్ జిమ్ ఏర్పాటుకు కృషిచేస్తా - జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి





నల్గొండ ఆర్సి, 14 అక్టోబర్, తరంగాలు : నల్గొండ పట్టణంలోని ఎన్జీ కళాశాల మైదానంలో సింథటిక్ ట్రాక్,ఓపెన్ జిమ్ ఏర్పాటుకు ప్రయత్నిస్తామని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు.మంగళవారం ఆమె ఎన్జీ కళాశాల మైదానంలో సింథటిక్ ట్రాక్ ఏర్పాటు విషయమై ఉదయపు నడక ద్వారా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ ఎన్జీ కళాశాల మైదానం నల్గొండకు ఒక మంచి గుర్తింపు అని అన్నారు. ఎన్ జి కళాశాల మైదానంలో మంచి క్రీడా సౌకర్యాలను కల్పించే విషయంలో మున్సిపల్ లేదా జిల్లా యంత్రాంగం నిధులతో అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటామని, ముఖ్యంగా సింథటిక్ వాకింగ్ ట్రాక్, హైమాస్ లైట్లు,ప్రస్తుతం ఉన్న ఓపెన్ జిమ్ కు మరమ్మతులు, అదనంగా ఓపెన్ జిమ్ ఏర్పాటు వంటి అత్యవసర సౌకర్యాలన్నిటిని కల్పించే విషయంపై దృష్టి సారిస్తామని ,ఇందుకుగాను సంబంధిత అధికారులు అంచనాలు రూపొందించి సమర్పిస్తే త్వరితగతిన వాటిని చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. అలాగే ఎన్ జి కళాశాల మైదానం స్థలాన్ని ఎవరు ఆక్రమించుకోకుండా కాపాడాల్సిన బాధ్యత ఉందని అన్నారు.రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్,వాకర్స్ అసోసియేషన్ నుండి బండారు ప్రకాష్, రేపాల మదన్మోహన్, డాక్టర్ పుల్లారావు , గోన రెడ్డి ,సౌరయ్య, కళాశాల ప్రిన్సిపల్ ఉపేందర్, లింగయ్య, మాజీ కౌన్సిలర్ మిర్యాల యాదగిరి,రాచకొండ గిరి, వెంకన్న, యాస వెంకట్ రెడ్డి ,సరళ తదితరులు ఉన్నారు.ఈ సందర్భంగా వాకర్స్ అసోసియేషన్ సభ్యులు జిల్లా కలెక్టర్ ను శాలువా, మొమెంటులతో సత్కరించారు.

# చరిత్రలో అక్టోబర్ 14 దమ్మ చక్ర పరివర్తన దినోత్సవం





వరంగల్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 14,(తరంగాలు) : భారతదేశ చరిత్రలో ఒక మహోన్నతమైన రోజు ఈ రోజు 1956 అక్టోబర్ 14న భారత రాజ్యాంగ ప్రధాన రూపశిల్పి నా ఆధునిక భారతదేశం యొక్క అత్యున్నత మేధావులలో ఒకరైన భరతమాత ముద్దుబిడ్డ భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ నాగపూర్ దీక్ష భూమి లో సాంప్రదాయ వేడుక తర్వాత తన అనుచరులతో కలిసి సుమారు ఆరు లక్షల మందితో బౌద్ధమతం స్వీకరించారు. అంత ఘనమైన చరిత్ర ఈనాటి వరకు ఏ ఒక్కరు కూడా చేయలేదు చెయ్యబోరు కూడా ఒక మహాసంగ్రామంలా ప్రజలు ప్రజలందరూ బాబాసాహెబ్ ను అనుసరించి బౌద్ధమతం స్వీకరించారు.అంత గొప్ప పండగ రోజును మంగళవారం రోజు కరీమాబాద్ అంబేద్కర్ భవన్ ముందు భారతీయ బౌద్ధమసభ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ బొమ్మల అంబేద్కర్ ఆధ్వర్యంలో ధర్మదీక్ష వేడుకలను జరుపుకున్నారు. మనిషి తన అభిప్రాయాలను అలవాట్లను ఆలోచనలను సాంప్రదాయాలను ఆచారాలను అంత సులువుగా మార్చుకోలేడు మార్పుకు సిద్ధపడ్డాడు అంటే ఎంతో అవసరం వీధినా దాగున్నాయని అర్థం ఒక రోజు ఒక సంవత్సరం కాదు వీళ్లు వీలుగా వివక్షతలకు దాడులకు దాష్టికానికి దోపిడికి గురవుతూ ఉంటే వీటన్నిటికీ ఒక మతం కారణం అయితే మార్పు తప్పనిసరి ఆ మార్పు కూడా విప్లవం మాదిరిగా యుద్ధం లాగా తిరుగుబాటు బాటలు ఉంటే దాన్నే చక్ర ప్రవర్తన అంటారు అదే రోజు ప్రపంచ చరిత్రలో అన్ని రకాల విప్లవాలు తిరుగుబాటులకు తలకట్టుగా దేశంలో పీడితులు తలెత్తుకునేలా చేసిన గొప్ప పండుగ రోజు. 1956 భారతదేశం జనాభా సుమారు 35 కోట్లు బాబాసాహెబ్ బౌద్ధం స్వీకరించిన మంగళవారం రోజు తనతో పాటు ఐదు లక్షల మంది స్వేచ్ఛ సమానత్వం కోసం బౌద్ధం స్వీకరించారు.ఇట్టి కార్యక్రమంలో పవన్ కమిటీ అధ్యక్షులు నీలం మల్లేశం,కడారి కుమార్, రమాబాయి అంబేద్కర్ మహిళా మండలి జిల్లా అధ్యక్షులు తరాల రాజమణి అంబేద్కర్ యువజన సంఘం నాయకులు జక్కుల రాజు, తరాల రవితేజ,బొమ్మల రాంప్రసాద్,నీలం స్వామి, ఒగ్గుల నరేందర,ఎరుకల కళావతి,నీలం శ్యాం,గాలి రాజు,రామిల్ల దేవేందర్, ఒంటెల సురేష్,నీలం దామోదర్,గుజ్జ చిన్న సిద్దార్థ రవి సుమారు 50 మంది కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేశారు.

# బలపాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా వైద్యశాఖ అధికారి.

మహబూబాబాద్, ప్రతినిధి అక్టోబర్. 14, తరంగాలు : మంగళవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి రవి రాథోడ్, బలపాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా వైధ్యాదికారి అక్కడి వైద్య సేవల అమలును సమగ్రంగా పరిశీలించారు. ఆయన ముందుగా అవుట్ పేషెంట్ ఓ పి విభాగాన్ని సందర్శించి, రోగులకు అందిస్తున్న వైద్య సేవల విధానాన్ని ప్రత్యక్షంగా గమనించారు.ఈ సందర్భంగా రోగులతో మాట్లాడి, వారికి అందుతున్న సేవలపై అభిప్రాయాలను తెలుసుకున్నారు. రోగులు ఎదుర్కొంటున్న సమస్యలను సవివరంగా ఆరా తీసి, తక్షణ పరిష్కారానికి సంబంధిత అధికారులకు సూచించారు. అలాగే సిబ్బందితో సమావేశమై, సేవా ధోరణి, రికార్డు నిర్వహణ, ఔషధాల సరఫరా, శుభ్రత మరియు వ్యాధి నివారణ చర్యల అమలు వంటి అంశాలపై సమీక్ష జరిపారు.వైద్య సిబ్బందికి రోగుల పట్ల మరింత శ్రద్ధ, మర్యాద మరియు సేవా భావంతో వ్యవహరించవలసిందిగా సూచించారు. ప్రజలకు సమయానికి, నాణ్యమైన వైద్య సేవలు అందించాలని పేర్కొన్నారు. అదేవిధంగా ఆరోగ్య కేంద్రం ప్రాంగణంలో పరిశుభ్రత, రికార్డు నిర్వహణ, ల్యాబ్ సేవలు, మాతా-శిశు ఆరోగ్య సేవలు, వ్యాక్సినేషన్ కార్యక్రమాలు, ప్రజారోగ్య కార్యక్రమాల పురోగతిపై ఆయన ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని, అన్ని



జాతీయ ఆరోగ్య మిషన్ ఎన్ హెచ్ ఎం కార్యక్రమాలు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది సమగ్రంగా అమలు చేయాలని, ప్రతి కార్యక్రమం లక్ష్యాలు పూర్తిగా నె-రవేర్చబడేలా కృషి చేయాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైద్యాధికారి డాక్టర్ స్రవంతి, అనిల్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ కోసం కృషి

- మానవులు 120 సంవత్సరాలు జీవిస్తారు.
- హరిత మిత్ర అవార్డు గ్రహీత దైద వెంకన్న.



మహబూబాబాద్, అక్టోబర్ 14, తరంగాలు: మహబూబాబాద్ పట్టణం కంకర బోర్డుకు చెందిన ఎండి సమ్మి,వీరి కూతుర్లలకు ఆరు రకాల మొక్కలు 20 ఇచ్చిన హరిత మిత్ర అవార్డు గ్రహీత దైద వెంకన్న.ఈ సందర్భంగా మాట్లాడుతూ మానవుడు 120 సంవత్సరాలు జీవిస్తాడు కానీ మనం చేసిన తప్పిదాలకు అన్ని రకాలుగా నష్టపోతు ఇప్పుడు 60 నుంచి 70 సంవత్సరాలు కూడా బ్రతికే పరిస్థితి లేదన్నారు. ఒక పక్క అభివృద్ధి పేరుతో కోట్ల మొక్కలు నరుకుతున్నారు.మరో పక్క ప్రకృతి వ్యవసాయం చెయ్యవలసిన రైతు రసాయన ఎరువులు వాడి భూమితో పాటు మానవులు అనారోగ్యాల పాలవుతున్నారు. వేటగల్లేమో వన్యప్రాణుల ప్రాణాలను తీయడం వల్ల కూడా మానవులకు నష్టం కలుగుతుందని అలాగే ఇంకో పక్క రోజు,రోజుకు వాయు కాలుష్యం,జల కాలుష్యం పెరగడం వల్ల కూడా మానవులకే నష్టం కల్గుతుంది. ఇన్ని రకాల నుంచి మానవులు 50 సంవత్సరాల జీవితాన్ని కోల్పోవాల్సి వస్తుంది. అని ఆవేదన వ్యక్తం చేశారు. మళ్లీ పాతరోజులు రావాలి అంటే ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చెయ్యాలని అన్నారు.

# మేరా యువభారత్ ఆధ్వర్యంలో క్రీడా పోటీలు



పర్వతగిరి, అక్టోబర్ 14 (తరంగాలు): మేరా యువ భారత్ వరంగల్ కేంద్రం ఆధ్వర్యంలో బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ నిర్వహించనున్నట్లు మేరా యువభారత్ యూత్ కోఆర్డినేటర్ రాజేందర్ నాయక్ తెలిపారు. బ్లాక్ లెవెల్ కోఆర్డినేటర్ మాట్లాడుతూ..పర్వతగిరి,నెక్కొండ మండలాల బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ కి 15 నుంచి 29 సంవత్సరాల యువతి, యువకులు తమ పేర్లను నమోదు చేసుకోవచ్చని, స్పోర్ట్స్ మీట్లో కబడ్డీ, మహిళలకు టగ్ ఆఫ్ వార్ (8 సభ్యుల టీం), అథ్లెటిక్స్ ( 100 మీటర్స్ పరుగు పందెం), షటిల్ (సింగిల్స్) ఈవెంట్స్ పోటీలు ఉంటాయని, ఈ అవకాశాన్ని రెండు మండలాల యువత సద్వినియోగం చేసుకోవాలన్నారు. క్రీడల్లో గెలుపొందిన వారికి ట్రోఫీ తో పాటు మెడల్ మరియు అభినందన పత్రం,రన్నర్స్ కి మెడల్ మరియు అభినందన పత్రం,ప్రోగ్రాం లో భాగస్వాములు అయిన వారందరికీ పార్టిసిపెంట్ పత్రాలు అందచేస్తామని, ఎటువంటి ఎంట్రీ ఫీజు లేదనీ,పోటీలు నియమ నిబంధనలకు లోబడి నిర్వహిస్తామని బ్లాక్ లెవెల్ కోఆర్డినేటర్ రాజేందర్ తెలియజేయడం జరిగింది. ఆసక్తి కలిగిన యువతీ, యు-వకులు,యువజన సంఘాల ప్రతినిధులు ఈనెల 15,16 తేదీలలో 79 89730 534 నెంబర్ ద్వారా రిజిస్ట్రేషన్ (నమోదు) చేసుకోవాలని కోరారు.

# మత ప్రచారం చేస్తున్న పుస్కోస్ పాఠశాలపై చర్యలు తీసుకోవాలి

- అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ వర్ధన్నపేట శాఖ డిమాండ్



వర్ధన్నపేట ప్రతినిధి, అక్టోబర్ 14, తరంగాలు : మత ప్రచారం చేస్తున్న పుస్కోస్ పాఠశాలపై చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బొల్ల అజయ్ డిమాండ్ చేశారు.అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ వర్ధన్నపేట శాఖ ఆధ్వర్యంలో వర్ధన్నపేట ఏసిపి నర్సయ్య కు పుస్కోస్ పాఠశాలపై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరంగల్ జిల్లా వర్ధన్నపేట పట్టణంలోని పుస్కోస్ ప్రైవేటు పాఠశాల నిబంధనకు విరుద్ధంగా పాఠశాలలో మత బోధనలు చేస్తూ విద్యార్థులను తల్లిదండ్రులను మోసం చేస్తుందన్నారు.విద్యార్థులకు చర్చి ఫాదర్ తో మత ప్రార్థన చేయించడం నిబంధనలకు విరుద్ధం ఇలాంటి సంఘటనలకు కారణమైన ఈ పాఠశాల మీద కఠినమైన చర్యలు తీసుకోవాలని ఏసీపి ని కోరారు.ఈ కార్యక్రమంలో ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బొల్ల అజయ్, కార్యకర్తలు అరుణ్, లోకేష్ ఉన్నారు.

# క్రమ-శిక్షణకే కాంగ్రెస్ పార్టీలో ప్రాధాన్యత..!

- జిల్లా అధ్యక్షుని ఎంపికపై అభిప్రాయ సేకరణ
- పాలేరు నియోజకవర్గ నాయకుల అభిప్రాయాలు సేకరించిన ఏఐసీసీ, పీసీసీ అబ్జర్వర్లు





పాలేరు ఆర్సీ, 14అక్టోబర్ (తరంగాలు ): ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుని (డీసీసీ) ఎంపిక ప్రక్రియ వేగం పుంజుకుంది. ఏఐసీసీ ఆదేశాల మేరకు, పీసీసీ సూచనల ప్రకారం మంగళవారం అభిప్రాయ సేకరణ సమావేశాలు నిర్వహించారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ..జిల్లాలో అందరికీ ఆమోదయోగ్యమైన నాయకత్వాన్ని ఏర్పాటు చేయాలనే ఉద్దేశంతో ఈ సమావేశాలు చురుగ్గా సాగుతున్నాయి. కూసుమంచి మండల కేంద్రంలోని ఎస్.ఆర్. ఫంక్షన్ హాల్లో నేలకొండపల్లి, కూసుమంచి మండలాలకు చెందిన బ్లాక్ కాంగ్రెస్ ముఖ్య నాయకులతో మరో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఏఐసీసీ అబ్జర్వర్ మహేంద్ర జినీ, పీసీసీ అబ్జర్వర్లు పాల్గొని నాయకులతో సమీక్ష జరిపారు. అభిప్రాయ సేకరణ అనంతరం పరిశీలకులు మాట్లాడుతూ...డీసీసీ అధ్యక్షుని ఎంపికలో అందరికీ ఆమోదయోగ్యమైన, పార్టీ పట్ల నిబద్ధత కలిగిన, క్రమశిక్షణతో ఉన్న నాయకుడినే ఎంపిక చేస్తామని తెలిపారు. పార్టీ ఐక్యతను కాపాడుతూ, త్యాగం చేసిన, ప్రజలతో మమేకమైన నాయకత్వం అవసరమని స్పష్టం చేశారు. జిల్లా స్థాయి నుంచి గ్రామ-స్థాయి వరకు కాంగ్రెస్ శక్తిని పునరుద్ధరించేందుకు సమన్వయంగా పని చేయాలని అబ్జర్వర్లు సూచించారు. ఈ సమావేశాల్లో ప్రస్తుత డీసీసీ అధ్యక్షుడు దుర్గాప్రసాద్, మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ కుందూరు భీష్మారెడ్డి చిత్రపటానికి వన్నాల వెంకటరమణ నివాళి







రాయపర్తి, అక్టోబర్ 14,తరంగాలు : మాజీ సర్పంచ్ కుందూరు భీష్మారెడ్డి దశదినకర్మకు హాజరై ఆయన చిత్రపటానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకట రమణ నివాళులర్పించారు. రాయపర్తి మండలం సన్నూరు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కుందూరు భీష్మారెడ్డి ఇటీవల మృతి చెందాడు. మంగళవారం వారి దశ దినకర్మ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకట రమణ హాజరై వారి చిత్రపటానికి నివాళులర్పించి, బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు - మాజీ మేయర్ తక్కలపల్లి రాజేశ్వర్ రావు, మాజీ శాసన సభ్యులు వన్నాల శ్రీరాములు, మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్, జిల్లా ఉపాధ్యక్షులు ఏకాంతం గౌడ్, జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్ రావు, వర్దన్నపేట మాజీ మండల అధ్యక్షులు కుమార స్వామి, మాక్స్ కేర్ కుందూరు కరుణాకర్ రెడ్డి, బీజేవైఎం నాయకులు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# సంఘటన్ సృజన్ అభియాన్ తో పార్టీ మరింత బలోపేతం





మహబూబాబాద్, ప్రతినిధి, అక్టోబర్. 14,తరంగాలు : మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష ఎన్నికల ప్రక్రియలో భాగంగా, సంఘటన్ సృజన్ అభియాన్ - తెలంగాణ కార్యక్రమం థీమ్ టీపీసీసీ ఆదేశాల మేరకు మహబూబాబాద్ శాసనసభ్యులు డా భూక్యా మురళీ నాయక్ ఆధ్వర్యంలో మంగళవారం వారి క్యాంపు కార్యాలయంలో సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం ప్రజల నుండి వచ్చిన నాయకత్వాన్ని ప్రజల ద్వారానే ఎంపిక చేయడం. కాంగ్రెస్ పార్టీ ఆత్మలోని ఈ ప్రజాస్వామ్య స్ఫూర్తిని నిలబెట్టే ప్రయత్నంగా ఈ కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతోంది. ఈ సమావేశంలో ఏఐసీసీ అబ్జర్వర్ దేబాసిస్ పట్నాయక్, టీపీసీసీ అబ్జర్వర్లు ఎమ్మెల్యే శంకర్,ఎం.డి. అవేజ్,ఇందిరా రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అబ్జర్వర్లు మాట్లాడుతూ ప్రజలలో నుండి ప్రజానాయకులను ఎంపిక చేయడం కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యం. ప్రతి జిల్లాలో స్థానిక నాయకులతో నేరుగా మాట్లాడి వారి అభిప్రాయాలను సేకరిస్తున్నాం. జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష పదవికి ఆసక్తి గల ఎవరైనా దరఖాస్తు చేసుకోవచ్చు. ప్రతి నాయకుడితో వ్యక్తిగతంగా చర్చించి, వారి అభిప్రాయాలను టీపీసీసీ మరియు ఏఐసీసీకి పంపుతాం. ఈ విధానంతో పార్టీ అంతర్గత ప్రజాస్వామ్యం మరింత బలపడుతుంది అని పేర్కొన్నారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా మురళీ నాయక్ మాట్లాడుతూ..- కాంగ్రెస్ పార్టీ ప్రజల మనసులో ఉన్న నిజమైన ప్రజాస్వామ్యానికి ప్రతీక. నాయకత్వం ప్రజల అభిప్రాయాలతో, ప్రజల అంగీకారంతో ఎంపిక అవుతుందంటే అదే నిజమైన ప్రజాస్వామ్యం. ఈ 'సంఘటన్ సృజన్ అభియాన్' కార్యక్రమం ద్వారా పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా మనం ముందుకు వెళ్తున్నాం, అని అన్నారు. త-రువాత తరువాత సమక్షంలో దరఖాస్తు ఫారమ్ను విడుదల చేసి, ఏఐసీసీ మరియు టీపీసీసీ అబ్జర్వర్లకు అందజేశారు. అనంతరం జిల్లా స్థాయి నాయకులతో వ్యక్తిగతంగా (సీక్రెట్గా) అభిప్రాయ సేకరణ కార్యక్రమం నిర్వహించబడింది. సేకరించిన అభిప్రాయాలను టీపీసీసీకి సమర్పించనున్నారు.. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు జన్నా రెడ్డి భరత్ చందర్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి, యూత్ అధ్యక్షులు సురేష్, జిల్లా నాయకులు మండల నాయకులు, పట్టణ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు వివిధ సంఘాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి గ్రామసభలపై నీలినీడలు..!!

- నరసింహుల గూడెం గ్రామసభలో బయటపడ్డ బాగోతం.
- గ్రామ ప్రజలే లేకుండా నిర్వహణ..
- తప్పుల తడకలుగా మస్టర్లు...!
- పని జరిగిన దినాలకంటే హాజరైన రోజులే ఎక్కువగా నమోదు..
- ఇష్టారాజ్యంగా మస్టర్లలో లెక్కలు..
- ప్రతితప్పిదాన్ని కప్పిపుచ్చుతున్న ఏపీవో..
- ఏపీవో స్థాయిలో ఏం మాట్లాడుతున్నారంటూ.. తనిఖీ సిబ్బంది ఆగ్రహం..
- నరసింహులగూడెం గ్రామసభలో బయటపడ్డ మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం బాగోతం..!!





పాలేరు ఆర్సీ, 14అక్టోబర్ (తరంగాలు) పాలేరు నియోజకవర్గంలోని మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం భారత ప్రభుత్వం 2005లో ఈ చట్టాన్ని తీసుకొచ్చింది. ఇది దేశంలోని గ్రామీణ ప్రాంతాల ప్రజల జీవనోపాధిని మెరుగుపరచడానికి ఉద్దేశించిన ప్రభుత్వపథకం. ఈ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాలలోని నైపుణ్యతతో సంబంధంలేకుండా గ్రామీణ కుటుంబాలలోని వయోజనులకు నిర్దేశించిన ఆర్థికసంవత్సరంలో కనీసం 100రోజులు వేతనంతో కూడిన పని చట్టబద్ధంగా కల్పించాలి. అలా కల్పించిన పనికి తగిన వేతనం ప్రభుత్వం అందజేస్తుంది. ఈ పనుల నిర్వహణకు సంబంధించి గ్రామీణ స్థాయిలో ఫీల్డ్ అసిస్టెంట్, టెక్నికల్ అసిస్టెంట్, మండలస్థాయిలో ఏపీవో ఉండగా ఎంపీడీవో పర్యవేక్షణలో నిర్వహించబడుతుంది. కిందిస్థాయి సిబ్బంది ఏదైనా అవినీతి, అక్రమాలకు పాల్పడితే అలాంటి వ్యవహారం ఏపీవో సరైన క్రమశిక్షణతో తప్పులు దొర్లకుండా పారదర్శకంగా పథకం అమలయ్యే విధంగా చూడాల్సిన బాధ్యత ఏపీవోపై ఉంది.

**కూసుమంచి మండలంలో ఇష్టారాజ్యం..**

అంతటి అత్యున్నతమైన లక్ష్యంతో ప్రవేశపెట్టబడిన ప్రభుత్వ పథకం కూసుమంచి మండలంలో ఏపీవో నిర్లక్ష్యవైఖరితో అభాసుపాలవుతుందనడానికి నిలువెత్తు నిదర్శనంగా మండలంలో జరుగుతున్న సోషల్ ఆడిట్ లో వెలుగుచూస్తున్న నిజాలు చక్కని తార్కాణం. పలు పంచాయతీలలో గ్రామసభలు నిర్వహించే తీరు చూస్తే ఎందుకు ఇంత గుట్టుచప్పుడు కాకుండా నిర్వహిస్తున్నారనే అనుమానాలు కలగకమానం లేదు. గ్రామంలో ఉపాధి హామీ గ్రామసభ నిర్వహించాలంటే గ్రామస్తులందరికీ ముందుగా తెలియజేసే విధంగా టమకా వేయించడం, మైకు ద్వారా తెలియజేయడం పలు విధాలుగా తెలియజేయాల్సిన సిబ్బంది తెలియజేయకుండా నిర్వహించడం ఏంటని మండలప్రజలు ప్రశ్నిస్తున్నారు.

**నరసింహులగూడెంలో అన్ని అవకతవకలే..**

మండలంలోని నరసింహులగూడెం గ్రామంలో మంగళవారం నిర్వహించిన గ్రామసభలో మేట్, ఏపీవో, టీఏ, పంచాయతీ కార్యదర్శి, తనిఖీ సిబ్బంది ఇద్దరు గ్రామస్తులు తప్ప ఎవరూ లేకుండానే గ్రామసభ నిర్వహించడం ప్రశ్నార్థకంగా మారింది. ఇదే విషయంపై ఏపీవోను గ్రామస్తులేరి అని ప్రశ్నించగా... ఉదయం వచ్చారు.. ఇంతసేపు ఉంటారా..? అని సమాధానం చెప్పడం కొసమెరుపు.

**తప్పుల తడకలుగా మస్టర్ల నిర్వహణ..**

గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో తనిఖీ సిబ్బంది అనేక రకాల అక్రమాలను వెలుగులోకి తీసుకుని రాగా సాక్షాత్తు ఏపీవో అప్పారావు సిబ్బందిని కాపాడేందుకు విశ్వప్రయత్నం చేయడం వెనుక ఆంతర్యంఏమిటో అంతుచిక్కని ప్రశ్న. ఓ మస్టర్ కు సంబంధించి ఏడు రోజులు తేడా వస్తుందని, అలా ఎందుకు జరిగిందని సిబ్బంది అడగగా..ఏపీవో కలుగజేసుకుని మస్టర్ లో పేర్లు ఉన్నాయి కానీ పేమెంట్ అంత చేయలేదు కదా..అంటూ బుకాయింపు సమాధానం చెప్పడంతో ఎస్ఆర్పీ కలుగజేసుకుని మీరు ఏపీవో స్థాయి అధికారై ఉండి వెనుకేసుకుని రావడం ఏంటని ఆగ్రహం వ్యక్తం చేశారు.

**ప్రస్తావనకు రాని కొలతలు, నర్సరీ నిర్వహణ..**

గ్రామసభలో చేసిన పనులకు సంబంధించిన కొలతలు, లెక్కలు ప్రస్తావనకు రాకపోవడం ఏంటనే ప్రశ్నకు సమాధానం దొరకని పరిస్థితి. నర్సరీ నిర్వహణకు సంబంధించి కూడా నోరు మెదపకపోవడం చర్చనీయాంశం అయింది. గ్రామసభ జరుగుతుందనే సమాచారంతో మీడియా ప్రతినిధులు పంచాయతీకి చేరుకోగానే గ్రామసభే ముగించడం మిలియన్ డాలర్లప్రశ్నగా మిగిలిపోయింది.

**జిల్లా అధికారులు తక్షణమే విచారణ చేపట్టాలి..**

కూసుమంచి మండలంలో ఉపాధి హామీ పథకం అమలుతీరుపై జిల్లా అధికారులు తక్షణమే విచారణ చేపట్టి, అవకతవకలకు పాల్పడిన సిబ్బంది ఎంతటి వారైనా అవినీతికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకుని, సొమ్ము రికవరీ చేయించి, పథకం అమలు సక్రమంగా జరిగే విధంగా చూడాలని మండలప్రజలు ముక్తకంఠంతో కోరతున్నారు.

# శాంతి భద్రతల పరిరక్షణలో సిసి కెమెరాల పాత్ర కీలకం

## - వర్ధన్నపేట ఏసీపీ అంబటి నర్సయ్య





రాయపర్తి, అక్టోబర్ 14,తరంగాలు నేరాలను అదుపుచేయడంలో, నేరస్థుల ను కనిపెట్టడంలో, శాంతిభద్రతల పరిరక్షణలో సిసి కెమెరాలు క్రియాశీలక పాత్ర పోషిస్తాయని వర్ధన్నపేట ఏసీపీ అంబటి నర్సయ్య అన్నారు.వరంగల్ జిల్లా రాయపర్తి మండలం మైలారం గ్రామంలో దాత ల సహకారంతో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ఏసీపీ నర్సయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమాన మని, వ్యాపార సముదాయాలు, ప్రధాన కూడళ్లలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవలసిన బాధ్యత ప్రజలపై ఉందని అన్నారు.సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకుంటే నేరాలను పూర్తి స్థాయిలో నియంత్రించ వచ్చని అన్నారు. మైలారం గ్రామాన్ని ఆదర్శంగా తీసుకొని ప్రతి గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటుకు గ్రామస్తులు కృషి చేయాలని ఆయన ప్రజలను కోరారు. సీసీ కెమెరాలు అందించడం లో సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐ శ్రీనివాసరావు, ఎస్సై ముత్యం రాజేందర్, దాతలు, గ్రామపుర ప్రముఖులు పాల్గొన్నారు.

# ఘనంగా మహాలక్ష్మి పరపతి సంఘం వార్షికోత్సవ వేడుకలు

- ❖ కాశీబుగ్గ లో మహాలక్ష్మి పరపతి సంఘం ఒక గొప్ప సంస్థ - బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకట రమణ





వరంగల్ ప్రతినిధి, అక్టోబర్ 14,తరంగాలు : శ్రీ మహాలక్ష్మి పరపతి సంఘం గత 02 సంవత్సరాల సర్వసభ్య సమావేశం వివేకానంద కాలనీలో ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకటరమణ హాజరయ్యారు.అనంతరం వన్నాల వెంకటరమణ మాట్లాడుతూ

సహకార పరపతి సంఘంలో 300 మంది మహిళలు కలిసి నడిపించడం చాలా గొప్ప విషయం, సంఘం అంటే కలిసి ఉండడం పరస్పర సహకార సంఘం ఒక్కరి కోసం అందరూ, అందరి కోసం నేను ఒక్కరు అనే భావనతో నడుస్తుంది. రెండు సంవత్సరాల నుండి కేవలం మహిళలతోనే నడిపించడం చాలా గొప్ప విషయం మనకు ఆర్థిక అవసరాల నిమిత్తం అధిక వడ్డీకి బయట ఆధారపడకుండా సంఘం సహకారంతో తక్కువ వడ్డీకి తీసుకొని అవసరాలు తీర్చుకొని బయట అధిక వడ్డీ కి తీసుకోకుండా మహిళలు ఆర్థికంగా ఎదగడం అభినందనీయం అన్నారు. మీరు పరస్పరం ఒకరికి ఒక్కరు సహకరించుకుంటూ సమాజంలో కూడా ఇతరులకు ఆదర్శప్రాయంగా ఉండాలని బయట సమాజానికి కూడా ఉపయోగపడాలని అన్నారు.

అనతి కాలం నుండి భారతదేశంలో మహిళలకు అత్యున్నత స్థానం కల్పించే సంప్రదాయం మనది దానికి ప్రతీకగా మాతృదేవోభవ అని బాల్యం నుండి నేర్పిస్తారు.

ఈ మధ్య కాలంలో గత కొన్ని సంవత్సరాలుగా ఆడ శిశువులను అబార్షన్ చేయించడం వలన సమాజంలో ఆడ,మగ నిష్పత్తి సమతుల్యత లోపించడం గమనించి ప్రధాని మంత్రి నరేంద్ర మోదీ భేటీ బచావో భేటీ పడవో (ఆడ బిడ్డను చదవించు - ఆడ బిడ్డను రక్షించు) పథకం ద్వారా గత 4 సంవత్సరాల నుండి ఆడ శిశువుల పరిరక్షణకు, అభ్యునతకు ప్రయత్నిస్తు, ఆడ మగ సమతుల్యతను కొంత వరకు మెరుగుపడటం జరిగింది. 300 సభ్యత్వలుగా ఉన్న ఈ మహాలక్ష్మి మహిళా పరపతి సంఘం అంచె అంచేలుగా ఎదుగుతూ, ఆర్థికంగా బలపడుతూ వేల సభ్యత్వలతో అభివృద్ధి చెందాలని, ఆ సంస్థ 4 సంవత్సరాల సందర్భంగా ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో డాక్టర్ వన్నాల వెంకట రమణ వారికీ శుభాకాంక్షలు తెలియచేశారు.

ఈ సమావేశం లో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి భకం హరి శంకర్, కాశీబుగ్గ మండల అధ్యక్షుడు అపురూప రాజేష్ నేత , శ్రీ మహాలక్ష్మి మహిళా పరపతి సంఘం ప్రధాన కార్యదర్శి కట్ల రాధిక, కోశాధికారి పోరాల్ల లావణ్య , సహాయ కోశాధికారి సిరిమల్లె శ్రీలత , ఆర్గనైజర్స్ సిరిపురం లావణ్య, సహాయ ఆర్గ-నైజర్ ఆడెపు కవిత తో పాటు సుమారు 200 మంది మహిళలు పాల్గొన్నారు.

# జూద స్థావరం పై టాస్క్ ఫోర్స్ పోలిసుల దాడి

- 12 మంది అరెస్ట్
- జిల్లా ఎస్పీ శ్రీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్



తరంగాలు, మెదక్ జిల్లా, అక్టోబర్ 14 : మంగళవారం విశ్వసనీయ సమాచారం ఆధారంగా టాస్క్ ఫోర్స్ పోలీసులు పాపన్నపేట్ మండలం యూసుఫ్‌పేట్ గ్రామ పరిధిలోని పౌల్ట్రీ ఫారమ్ సమీప ప్రాంతంలో బొమ్మా బొరుసు (జూదం) ఆడుతున్న వ్యక్తులపై దాడి నిర్వహించారు. ఈ దాడిలో మొత్తం 12 మంది జూదగాళ్లను అదుపులోకి తీసుకొని వారివద్ద నుండి రూ. 14,049/- నగదు మరియు 9 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకుని పాపన్నపేట్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. వారిపై తదుపరి చట్టపరమైన చర్యలు కొనసాగుతున్నాయని జిల్లా ఎస్పీ డీ.వి. శ్రీనివాసరావు ఐపీఎస్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు ఐపీఎస్ మాట్లాడుతూ జిల్లాలో చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని, కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పేకాట బెట్టింగ్ వంటి కార్యకలాపాల వలన ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని, ముఖ్యంగా యువత తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపదించాలనే ఆలోచనలతో చెడు మార్గాలను ఎంచుకుంటున్నారని, కష్టపడనిదే ఏది ఊరికే రాదని అన్నారు. ప్రజలు కూడా ఇలాంటి సమాచారాన్ని పోలీసులకు అందించి సహకరించాలి అని తెలిపారు.

# ఉచిత గాలి కుంటు వ్యాధి నిరోధక టీకాలు కార్యక్రమము

మహబూబాబాద్, ప్రతినిధి, అక్టోబర్ 14, తరంగాలు : జాతీయ పశు వ్యాధుల నివారణ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలలోనూ ఉచిత గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమము తేదీ. 15. 10.2025 నుండి 14.11.2025 వరకు నెలరోజుల పాటు పక్షసంవర్దక శాఖ ఆధ్వర్యంలో చేపట్టబడునని జిల్లా పశు వైద్య మరియు పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ బి. కిరణ్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.గాలికుంటు వ్యాధి ఒక అంటూ వ్యాధని పికార్నో వైరస్ వలన సోకుతుందని ఈ వ్యాధి పశువులలో సోకడం వలన మరణాలు తక్కువే అయినప్పటికీ వాటిలో ఉత్పాదక శక్తి, పునరుత్పత్తి శక్తిసామర్థ్యం కుంటుపడుతుందని, ఈ వ్యాధి పశువులలో వస్తే పాడి రైతులు ఆర్థికంగా ఎక్కువ నష్టం వస్తుందని ఈ వ్యాధి సోకిన పశువులలో జ్వరం ఎక్కువగా ఉండి నోరు మరియు గిప్పల మధ్య గుబ్బలు ఏర్పడి చితికిపోయి నశించిపోతాయని నోటి నుండి సొంగ కార-ుతుందని పాల దిగుబడి తగ్గుతుందని మరియు వ్యవసాయానికి ఉపయోగించే పశువులు పనిచేయలేవని కావున రైతులు ఆర్థికంగా నష్టపోతారన్నారు. కావున, ఈ జబ్బు రాకుండా వ్యాధి నిరోధక టీకాలు తమ పశువులకు (తెల్ల పశువులు మరియు గేదెలు) నాలుగు నెలలు వయసు పడిన వాటికి అన్నింటికీ టీకాలు వేయించుకోవలసినదిగా రైతులకు కోరారు. మండల పశు వైద్యాధికారులు టీకా కార్యక్రమము తేదీ.15.10. 2025 నుండి 14.11.2025 వరకు ప్రతిరోజు ఏ గ్రామంలో ఉంటుందో గ్రామ పంచాయతీ సెక్రటరీలకు మరియు రైతులకు ముందుగా సమాచారం తెలియపరస్తారన్నారు. కావున, అందరూ తప్పకుండా తమ పశువులకు టీకా వేయించుకోగలరని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

# నాగరాజా..

## బుస్స్ బుస్స్ నాగరాజా..

- ❖ జాలిపడి వదిలేయాలా.? బయపడి చంపేయాలా?
- ❖ మండలకేంద్రంలో ప్రధాన రహదారిపై త్రాచుపాము.
- ❖ వచ్చే పోయే దిచక్ర వాహనదారులను కాటేసి ప్రయత్నం.!



పాలేరు ఆర్సీ, 14అక్టోబర్ (తరంగాలు) : తిరుమలాయపాలెం మండల కేంద్రంలోని మంగళవారం ఖమ్మం,వరంగల్ ప్రధాన రహదారిపై త్రాచుపాము దర్శనమిచ్చింది. పాముకు, తోకకుపైన నడుము కింద బాగంపై అటుగా వెళ్ళే గుర్తుతెలియని వాహనం ఎక్కడంతో అంత చురుకుగా కాగదలికలు కదపడంలేదు. రోడ్డుపైనే ఉండి అటుగా వచ్చే, పోయే దిచక్ర వాహనదారులను కాటేసి ప్రయత్నం చేస్తుంది. భయంతోనే లేక కోపంతోనే గాని వాహనాల శబ్దాలకు బుసలు కొడుతూ వడిగా. పడగ విప్పి బుసలు కొడుతూ ఉంది. ఆ దృశ్యాన్ని చూస్తున్న జనాలు దానిని చంపకుండా జాలిపడి వదిలేయాలా.? బయపడి చంపేయాలా? అన్న సందేహంలో పడ్డారు. ఇంతలో అటుగా వెళ్తున్న ఓ వ్యక్తి కర్రతో దానిని చంపేశాడు.

# రీజనల్ రింగ్ రోడ్ అలైన్ మెంట్ ను వెంటనే మార్చాలి

- సిపిఎం పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య



తరంగాలు, రంగారెడ్డి జిల్లా, అక్టోబర్ 14 : తెలంగాణలో నిర్మిస్తున్న రీజనల్ రింగ్ రోడ్ అలైన్ మెంట్ మార్చి మొదట ప్రతిపాదించిన అలైన్మెంట్ ని అమలు చేయాలని సిపిఎం పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య డిమాండ్ చేశారు.తలకొండపల్లి మండల కేంద్రంలో బస్టాండ్ ఆవరణలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గుమ్మడి కురుమయ్య అధ్యక్షతన రీజనల్ రింగ్ రోడ్ భూ నిర్వాసితుల రిలే నిరాహార దీక్ష కొనసాగించడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ.. వందల ఎకరాలు ఉన్న భూస్వాముల భూములను కాపాడడం కోసం పేద సన్న చిన్న కారు రైతుల భూములను రీజనల్ రింగ్ రోడ్డు పేరుతో ఆక్రమించుకోవడం దౌర్జన్యమని, కావాలనే పేద రైతుల భూములను కోల్పోయేలా రేవంత్ రెడ్డి ప్రభుత్వం అలైన్మెంట్ మార్చిందని తక్షణమే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి రియల్ ఎస్టేట్ వ్యాపారులకు కొమ్ముగాసే విధంగా అలైన్మెంట్ ప్రతిపాదించారని తెలిపారు. ఇందులో ఎమ్మెల్యే పాత్ర లేకుంటే తక్షణమే భూబాధిత రైతులను కలిసి వారికి భూ భరోసా ఇచ్చి వారి పక్షాన రీజనల్ రింగ్ రోడ్ కు వ్యతిరేకంగా పత్రికా పలకడం చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటే రైతుల ప్రభుత్వం అని పేదల ప్రభుత్వమని చెబుతూనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేద రైతుల భూములను లాక్కోవడం దౌర్జన్యమని తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి 2013 భూ సేకరణ చట్టంలోని నిబంధనలకు అనుగుణంగా భూసేకరణ చేయాలన్నారు. లేనిపక్షంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో భూ నిర్వాసితులను ఏకం చేసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. రిలే నిరాహార దీక్ష కార్యక్రమంలో ఆమనగల్ పార్టీ మండల కార్యదర్శి పిప్పల శివశంకర్, సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు కానుగుల వెంకటయ్య, దుబ్బచెన్నయ్య, జినుకుంట్ల దైవానందం, కమ్ము చెన్నయ్య, తోగరి పోచయ్య, కొత్త మల్లేష్, జంగారెడ్డిపల్లి మాజీ సర్పంచ్ గడిగ వెంకటస్వామి, మాజీ ఎంపిటిసి బండారు లక్ష్మయ్య, భూ పోరాట కమిటీ అధ్యక్షులు దుడ్డు పరమేష్, భూ నిర్వాసిత రైతులు మల్లేష్, మాజీ ఉపసర్పంచ్ యాదగిరి, నవీన్, మాధవరెడ్డి, యాదయ్య, రాజు, ధర్మారెడ్డి, సుధాకర్, మహేష్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం సమర్పించిన జహీరాబాద్ మునిసిపాలిటీ ఐడిఎస్ఎంటి కాలనీ వాసులు





తరంగాలు, సంగారెడ్డి జిల్లా, అక్టోబర్ 14 : ఐడిఎస్ఎంటి కాలనీ 158 సర్వేనెంబర్ లో (10 ఎకరాల విస్తీర్ణంలో) తమ ప్లాట్లను , ఇండ్లను పది రోజుల నుండి ప్రైవేట్ వ్యక్తులు బుల్డోజర్ల సహాయంతో ధ్వంసం చేస్తూ చెదను చేస్తున్నారని, చుట్టూ కంచెను ఏర్పాటు చేస్తున్నారని ఐడిఎస్ఎంటి కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేశారు..1989 సంవత్సరంలో జహీరాబాద్ మున్సిపాలిటీ వారు ఏర్పాటుచేసిన లేఔట్ లో తాము ప్రభుత్వానికి నిర్దేశించినా రుసుమును చెల్లించి ప్లాట్లు రిజిస్ట్రేషన్ చేసుకున్నామని గత 25 సంవత్సరాల నుంచి అక్కడ నివాసం ఏర్పాటు చేసుకుని జీవనం సాగిస్తున్నామని, ప్రభుత్వం వారు అట్టి స్థలంలో రోడ్లను మురికి కాలువలను ,విద్యుత్ స్తంభాలను, మంచినీటి సౌకర్యాన్ని ఏర్పాటు చేశారన్నారు.. ఇట్టి స్థలంలో ఇప్పుడు ప్రైవేట్ వ్యక్తులు వచ్చి సదరు భూమి మాభూమి అని రోడ్లను మురికి కాలువలను మంచినీటి పైప్లైన్లను బుల్డోజర్లతో ధ్వంసం చేస్తున్నారని అన్నారు... పైసా పైసా కూడగట్టుకుని ఇట్టి ఫ్లాట్లను కొనుక్కున్నామని, ఇప్పుడు ప్రైవేట్ వ్యక్తులు వచ్చి ఇది మా స్థలం అని అనడం ఎంతవరకు సమంజసం అని అన్నారు.. స్థానిక అధికారులకు ఎన్నిసార్లు ఇట్టి విషయమై మొరపెట్టుకున్న ఈ అంశం కోర్టు పరిధిలో ఉందని, స్పందించడం లేదని కలెక్టర్ కార్యాలయానికి వచ్చామని తమ ప్లాట్లను ఇండ్లను వదిలిపెట్టే ప్రసక్తి లేదని, వెంటనే ప్రభుత్వ యంత్రాంగం సమస్యను పరిష్కరించాలని లేనియెడల బాధితులకు ప్రత్యామ్నాయ మార్గాలు చూపించాలని నిరసన వ్యక్తం చేసి జిల్లా రెవెన్యూ అధికారి పద్మజా రాణి గారికి వినతి పత్రం సమర్పించడం జరిగింది. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ కౌన్సిలర్ నామ రవికిరణ్ , నాయకులు వెంకటేశం గుప్తా, నరసింహారెడ్డి, వెంకట్ సాగర్ బాధితులు పాల్గొన్నారు..



## గోడ పత్రికను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్



తరంగాలు, సూర్యాపేట, అక్టోబర్ 14 : కనీస మద్దతు ధరలు, పత్తి నాణ్యత ప్రమాణాలు, KAPAS KISAN APP పై అవగాహన నిమిత్తం జిల్లా కలెక్టర్ తేజాస్ నంద్ లాల్ పవర్ మంగళవారం కలెక్టర్ చాంబర్ నందు గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పత్తి రైతులకి KAPAS KISAN APP లో స్లాట్ బుక్ చేసుకోవడానికి పూర్తి అవగాహన కల్పించవలసినదిగా రైతులు స్లాట్ బుక్ చేసుకునే ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సంబంధిత ఏఈఓ లు రైతులకు యాప్ నందు స్లాట్ బుక్ చేసుకునే విధంగా తర్ఫీదు ఇవ్వాలని ధాన్యం కొనుగోలుకు సంబంధించి అన్ని కొనుగోలు కేంద్రాలకు సరిపడు ఎక్విప్మెంట్ (పరికరాలు) సమకూర్చుకోవలసినదిగా సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించినారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కే. సీతారామారావు,డి ఏ ఓ శ్రీధర్ రెడ్డి, జిల్లా మార్కెటింగ్ అధికారి నాగేశ్వరశర్మ, మార్కెటింగ్ కమిటీ సహాయ కార్యదర్శి ఎం వెంకట్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ ఫస్ట్ ఇయర్ విద్యార్థులపై ఫీజుల భారాన్ని తగ్గించాలి - పి డి ఎస్ యు.

- కాకతీయ యూనివర్సిటీ విసి ప్రతాప్ రెడ్డి కి వినతి
- ఫీజులు తగ్గించకపోతే ఆందోళన చేపడుతాం..



పాలేరు ఆర్సీ, 14 అక్టోబర్ , తరంగాలు : పిడిఎస్‌యు ఖమ్మం జిల్లా కమిటీఆధ్వర్యంలో ఖమ్మం నగరంలోని పీజీ కళాశాలలో కాకతీయ యూనివర్సిటీ వీసీ ప్రతాప్ రెడ్డికి వినతిపత్రం అందజేయడం జరిగింది. పిడిఎస్‌యు ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి గోకినవల్లి మస్తాన్ పాల్గొని మాట్లాడుతూ కేయూ పరిధిలో డిగ్రీ కోర్సుల మొదటి సెమిస్టర్ విద్యార్థులకు భారీగా పెంచిన వివిధ రకాల ఫీజులను తగ్గించాలని పిడిఎస్యు గోకనపల్లి మస్తాన్ ప్రభుత్వాన్ని కోరారు. కాకతీయ యూనివర్సిటీ పరిధిలో ఉమ్మడి వరంగల్,ఖమ్మం, ఆదిలాబాద్ జిల్లాలలో డిగ్రీ కోర్సులు 2025-26 ప్రవేశాలు పొందిన ఫస్ట్ ఇయర్ మొదటి సెమిస్టర్ విద్యార్థులకు వివిధ రకాల ఫీజులను ప్రభుత్వం భారీగా పెంచి పేద విద్యార్థులపై భారాన్ని మోపింది అని అన్నారు. ఒక్కో విద్యార్థికి రిజిస్ట్రేషన్ ఫీజు గతంలో 80 ఉండగా ఇప్పుడు 1200 రూపాయలకు పెంచారు. రికగ్నేషన్ ఫీజు గతంలో 400 ఉండగా ఇప్పుడు 800 కు ఐయుడిఎఫ్ ఫీజు గతంలో 60 ఉండగా ఇప్పుడు 300 కు ఎస్ డబ్ల్యూ ఎఫ్ ఫీజు గతంలో 50 ఉండగా ఇప్పుడు 200 కు పెంపుదల చేసి విద్యార్థులపై తీవ్ర భారాన్ని మోపారు. ఒక్క పరీక్ష ఫీజు మాత్రమే 750 గతంలో మాదిరిగానే యధావిదంగా కొనసాగిస్తున్నారు. గతం లో ఒక్కొక్క విద్యార్థి ఆయా అన్ని రకాల ఫీజుల కింద 1340 చెల్లించేవారు. ఇప్పుడు ఏకంగా ఆ ఫీజులు అన్ని కలిపి 3,250 కి పెంపుదల చేశారు.గతం కంటే ఒకేసారి ఒక్కో విద్యార్థిపై 1910 రూపాయలు ఫీజు భారం పడుతుంది. ఒకేసారి ఇంత భారీ మొత్తంలో పెంచిన ఫీజులతో విద్యార్థులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని, పేద విద్యార్థులు ఏమాత్రం కట్టలేనటువంటి ఫీజుల భారాన్ని విద్యార్థులపై ప్రభుత్వం మోపడం సరికాదని తక్షణమే ప్రభుత్వం పున:ర ఆలోచించి ఫీజుల భారం తగ్గించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పి డిఎఫ్ యు ఖమ్మం డివిజన్ కార్యదర్శి రాము అభి అజయ్ చందు, వేణు, రాజ శేఖర్, సతీష్, తదితులు పాల్గొన్నారు

## పుస్కోస్ పాఠశాలపై “అధికారులకు అంత ప్రేమెందుకు”

- మత ప్రచారం చేస్తున్న విద్యాసంస్థలపై అధికారుల నిర్లక్ష్యం
- ఇటీవల విద్యార్థినిని పన్ను విరిగేలా దండించిన ఉపాధ్యాయురాలు
- నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్న విద్యాశాఖ అధికారులు
- మత బోధనలు చేస్తున్న పాఠశాల పై చర్యలు తీసుకోవాలి. లేకపోతే మా పోరాటం ఉధృతం చేస్తాం
- బిజెపి జిల్లా అధికార ప్రతినిధి కుందూరు మహేందర్ రెడ్డి



వర్ధన్నపేట ప్రతినిధి, అక్టోబర్ 14,తరంగాలు : వర్ధన్నపేట పుస్కోస్ పాఠశాలలో విద్యార్థులపై బలవంతంగా క్రైస్తవ మత సిద్ధాంతాలను రుద్దుతూ క్రైస్తవ మత ప్రార్ధన లు నేర్పుతూ వీడియోల ద్వారా దొరికినప్పటికీ అధికారులు వెళ్లి విచారణ చేపట్టి దానిపై వివరణ తీసుకున్నప్పుడు పాఠశాల ప్రిన్సిపల్ ఆ విషయాన్ని ఒప్పుకున్నా కూడా ఇప్పటివరకు జిల్లా విద్యాశాఖ అధికారులు మరియు ఆర్జెడి స్పందించకపోవడం చాలా హాస్యాస్పదంగా ఉందని భారతీయ జనతా పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కుందూరు మహేందర్ రెడ్డి అధికారులపై మండిపడ్డారు.పుస్కోస్ పాఠశాలపై అధికారులకు అంత ప్రేమెందుకు...? అని ప్రశ్నించారు. ఇటీవల పాఠశాలలో విద్యార్థినిని పన్ను విరిగేలా దండించిన ఘటన వివిధ పత్రికల్లో ప్రచురితమైంది. అయినప్పటికీ విద్యాశాఖ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం గమనార్హం. ఇప్పటికైనా అధికారులు కళ్ళు తెరిచి వారు నిబంధనలు పాటించి మత ప్రచారం చేస్తున్న పాఠశాలపై చర్యలు తీసుకోవాలని అధికారులను డిమాండ్ చేశారు. మేము అధికారులకు ఎంత విజ్ఞప్తి చేసిన ఒత్తిడి తెచ్చిన ఫోన్ ద్వారా మాట్లాడిన కూడా అధికారులు ఒకరి మీద ఒకరు చెప్పుకుంటూ ఈ బాధ్యత నాది కాదంటూ చెప్పుకుంటూ రెండు రోజుల సమయాన్ని వృధా చేశారని ఇప్పటికైనా పాఠశాల యాజమాన్యంపై మరియు మత బోధనలు చేస్తున్న పాఠశాలపై చర్యలు తీసుకోకపోతే భవిష్యత్తులో పోరాటం ఉధృతంగా ఉంటుందని తెలిపారు. ఇదే విషయాన్ని కేంద్ర మానవ వనరుల మంత్రిత్వ శాఖకు ఈమెయిల్ ద్వారా పంపించిన ఈమెయిల్ కు స్పందించి దీనిపై చర్యలు ఉంటాయని చెప్పినా కూడా ఇక్కడ ఉన్న అధికారులు ఇప్పటివరకు చర్యలు తీసుకోకుండా ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. ఇదే విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వ విద్యాశాఖ కార్యదర్శికి కూడా ఈమెయిల్ ద్వారా పంపించడం జరిగిందని కానీ ఇప్పటివరకు వారు స్పందించలేదని మహేందర్ రెడ్డి తెలిపారు. విద్యాశాఖ మంత్రిగా ఉన్న ముఖ్యమంత్రి కి ఈమెయిల్ ద్వారా మరియు వాట్సాప్ ద్వారా రెండింటి ద్వారా పంపించిన కూడా స్పందించకుండా మొద్దు నిద్ర పోతున్నారని విమర్శించారు. ఈ విషయంపై త్వరితగతిన జిల్లా విద్యాశాఖ అధికారి మరియు ఉన్నతాధికారులు స్పందించాలని ఆయన డిమాండ్ చేశారు.లేదంటే పోరాటం తీవ్రంగా ఉంటుందని ఆయన హెచ్చరించారు.

## ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని పరామర్శించిన అశోక్ నగర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు



నర్సంపేట, అక్టోబర్ 14, తరంగాలు : నర్సంపేట ఎమ్మెల్యే మాధవరెడ్డిని అశోక్ నగర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులతో పాటు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి,మాజీ ఎంపీపీ తక్కళ్లపెల్లి రవీందర్ రావు పరామర్శించారు. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి తల్లి దొంతి కాంతమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. మంగళవారం కాంతమ్మ చిత్రపటానికి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి, మాజీ ఎంపీపీ తక్కళ్లపెల్లి రవీందర్ రావు, మాజీ నీటి సంఘం చైర్మన్ పరిటాల నాగేశ్వరరావు,ఖానాపురం మండల కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి పొడుపు గంటి మధుసూదన్ రావు పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం ఎమ్మెల్యే దొంతిని పరామర్శించి,ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అశోక్ నగర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏల్ది శ్రీనివాస్ గౌడ్, జాడి వెంకటేష్, జాడి కిరణ్, పిఎసిఎస్ డైరెక్టర్ జాడి అచ్యుతం, బొంపెల్లి అనిల్ రావు, అయోధ్య నగర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు గుండ్ల యాకన్న, బుర్ర మురళి, పెండ్లి రాజు, కర్రె మల్లయ్య, బానోతు మల్లేష్, కొంతం రాజు, బాల్య మురళి కృష్ణ, బానోతు విజయ్ నాయక్, నడిపెల్లి భరత్, బానోతు మల్లేష్ నాయక్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ప్రభాస్ కొత్త సినిమా టైటిల్ లీక్..
## - అనుకోకుండా చెప్పేసిన ప్రదీప్ రంగనాథ్!



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటిస్తున్న కొత్త సినిమా టైటిల్‌పై నెలకొన్న ఉత్కంఠకు దాదాపు తెరపడింది. హను రాఘవపూడి దర్శకత్వంలో రానున్న ఈ చిత్రానికి 'ఫౌజీ' అనే పేరును ఖరారు చేసినట్లు తెలుస్తోంది. అధికారిక ప్రకటన రాకముందే, నటుడు ప్రదీప్ రంగనాథన్ ఓ ఈవెంట్‌లో పొ-రపాటున ఈ విషయాన్ని వెల్లడించారు. దీంతో ఈ వార్త సోషల్ మీడియాలో వై-రల్‌గా మారింది.

**ఏం జరిగిందంటే?**

ప్రదీప్ రంగనాథన్ తన కొత్త సినిమా 'డూడ్' ప్రమోషన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సినిమాను కూడా మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తోంది. ఈ సందర్భంగా ఆయన నిర్మాతలను ప్రశంసిస్తూ, వారి అభిరుచి గురించి మాట్లాడారు. ఈ క్రమంలో "నేను ఇది చెప్పొచ్చో లేదో తెలియదు కానీ, నిర్మాతలు నాకు ప్రభాస్ సర్ నటిస్తున్న 'ఫౌజీ' సినిమా క్లిప్పింగ్స్ కొన్ని చూపించారు. అవి చూసి అద్భుతం అని చెప్పాను" అని వ్యాఖ్యానించారు. వెంటనే తాను పొరపాటున టైటిల్ చెప్పేశానని గ్రహించి నవ్వేశారు. దీంతో ప్రభాస్ సినిమాకు 'ఫౌజీ' అనే టైటిల్ ఖరారైందనే వార్తకు బలం చేకూరింది.

**పీరియాడికల్ యాక్షన్ డ్రామాగా..**

'సీతా రామం' ఫేమ్ హను రాఘవపూడి దర్శకత్వంలో మైత్రీ మూవీ మేకర్స్ ఈ చిత్రాన్ని భారీ బడ్జెట్‌తో నిర్మిస్తోంది. స్వాతంత్ర్యానికి ముందు కాలం నాటి కథతో పీరియాడికల్ యాక్షన్ డ్రామాగా ఈ సినిమా తెరకెక్కుతోంది. ఇందులో ప్రభాస్ ఒక శక్తిమంతమైన సైనికుడి పా-త్రలో కనిపించనున్నారని సమాచారం. ఈ చిత్రంలో సోషల్ మీడియా సెన్సేషన్ ఇమాన్వీ కథానాయికగా నటిస్తోంది.

ప్రస్తుతం ప్రభాస్ చేతిలో 'కల్కి 2898 ఎ.డి.', 'సలార్ పార్ట్ 2' వంటి భారీ ప్రా-జెక్టులు ఉన్నాయి. వాటితో పాటు 'ఫౌజీ' కూడా అభిమానుల్లో భారీ అంచనాలను రేకెత్తిస్తోంది. ప్రదీప్ రంగనాథన్ వ్యాఖ్యలతో టైటిల్‌పై స్పష్టత వచ్చినప్పటికీ, మైత్రీ మూవీ మేకర్స్ నుంచి అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది.

# ఆ పదానికి అర్థం ఏంటో నాకు తెలియదు...
## క్యూట్ వర్డ్ అనుకుని వాడేశా - రాశీ ఖన్నా

ప్రముఖ కథానాయిక రాశీ ఖన్నా ఇటీవల చేసిన ఓ వ్యాఖ్య సోషల్ మీడియాలో తీవ్ర దుమారం రేపింది. ఓ ఇంటర్వ్యూలో ఆమె వాడిన అభ్యంతరకర పదంపై పెద్ద ఎత్తున ట్రోలింగ్ జరగడంతో, దీనిపై ఆమె తాజాగా వివరణ ఇచ్చారు. తాను ఆ పదాన్ని బూతు అని తెలియక వాడానని, అదొక క్యూట్ వర్డ్ అని భావించానని స్పష్టం చేశారు. సిద్ధు జొన్నలగడ్డ, రాశీ ఖన్నా జంటగా నటించిన తాజా చిత్రం 'తెలుసు కదా'. ఈ సినిమా ప్రచార కార్యక్రమాల్లో భాగంగా చిత్రబృందం వరుస ఇంటర్వ్యూలు ఇస్తోంది. ఈ క్రమంలో ఓ పాడ్‌కాస్ట్‌లో పాల్గొన్న రాశీ ఖన్నా, హీరో సిద్ధు గురించి మాట్లాడుతూ.. అతని కాన్ఫిడెన్స్ చూసి తానొక 'పిచ్చి ములిడ'లా చూస్తూ ఉండిపోయానని వ్యాఖ్యానించారు. ఈ వీడియో క్లిప్ క్షణాల్లో వైరల్ అవ్వడంతో, నెటిజన్లు ఆమెపై



విమర్శలు గుప్పించారు. ఈ వివాదంపై రాశీ ఖన్నా స్పందిస్తూ, "నిజంగా అది ఒక బూతు పదమని నాకు తెలియదు. నేను దాన్ని ఓ అందమైన, క్యూట్ వర్డ్ అనుకున్నాను. అందుకే అలా అనేశాను. తర్వాత నా స్నేహితురాలు ఫోన్ చేసి దాని అసలు అర్థం చెప్పింది" అని చెప్పుకొచ్చారు. ఆమెకు మద్దతుగా హీరో సిద్ధు జొన్నలగడ్డ కూడా మాట్లాడారు. తమ సినిమాలో ఒక బొమ్మ పాత్ర ఈ పదాన్ని వాడుతుందని, రాశీకి దాని అసలు అర్థం తెలియదని, క్యూట్ వర్డ్ అనే భ్రమలోనే ఆమె మాట్లాడిందని ఆయన తెలిపారు. ఈ వివరణ తర్వాత కూడా కొందరు నెటిజన్లు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. కాగా, శ్రీనిధి శెట్టి మరో కీలక పాత్రలో నటిస్తున్న ఈ రొమాంటిక్ ఎంటర్‌టైనర్ అక్టోబర్ 17న ప్రేక్షకుల ముందుకు రానుంది.

# 'మీసాల పిల్ల' పాట వచ్చేసింది

మెగాస్టార్ చిరంజీవి తన కొత్త చిత్రం నుంచి ఓ ఆసక్తికరమైన అప్‌డేట్‌తో అభిమానుల ముందుకు వచ్చారు. ప్రముఖ దర్శకుడు అనిల్ రావిపూడి దర్శకత్వంలో ఆయన నటిస్తున్న 'మన శంకర వర ప్రసాద్ గారు' సినిమాలోని 'మీసాల పిల్ల' అనే పాట లిరికల్ వీడియోను పంచుకున్నారు. ఆ పాట వివరాలను స్వయంగా సోషల్ మీడియా ద్వారా వెల్లడించాఉ. ఈ పాటను దిగ్గజ గాయకుడు ఉదిత్ నారాయణ్ ఆలపించడం విశేషం. ఈ విషయాన్ని ప్రకటిస్తూ చిరంజీవి తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. భీమ్స్ సిసిరోలియో స్వరపరిచిన ఈ మెలోడీకి భాస్కరభట్ల సాహిత్యం అందించారు. ఉదిత్ నారాయణ్‌తో పాటు శ్వేతా మోహన్ కూడా ఈ గీతాన్ని ఆలపించారు. గతంలో చిరంజీవి చిత్రాలలోని ఎన్నో సూపర్ హిట్ గీతాలకు ఉదిత్ నారాయణ్ తన గాత్రాన్ని అందించారు. చాలా కాలం తర్వాత మళ్లీ ఈ కాంబినేష-న్‌లో పాట




రానుండటంతో అభిమానుల్లో అంచనాలు పెరిగాయి. ప్రస్తుతం శరవేగంగా చిత్రీకరణ జరుపుకుంటున్న ఈ సినిమాలో చిరంజీవి సరసన నయనతార, కేథరిన్ ట్రెసా కథానాయికలుగా నటిస్తున్నారు. షైన్ స్క్రీన్స్, గోల్డ్‌బాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకాలపై సాహు గారపాటి, సుష్మిత కొణిదెల ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ అప్‌డేట్‌తో సినిమాపై ప్రేక్షకుల్లో మరింత ఆసక్తి నెలకొంది.

# పుట్టినరోజుకు ముందే...
## సాయి దుర్గా తేజ్ కోసం కామన్ డీపీ

సుప్రీం హీరో సాయి దుర్గా తేజ్ పుట్టినరోజు సందర్భంగా సోషల్ మీడియాలో సందడి మొదలైంది. సాయి తేజ్ జన్మదినం అక్టోబర్ 15న కాగా, అభిమానులు ఒకరోజు ముందుగానే వేడుకలను ప్రారంభించారు. ఇందులో భాగంగా ఆయన అభిమానులు ఓ ప్రత్యేకమైన కామన్ డిస్‌ప్లే పిక్చర్ (సీడీపీ)ను విడుదల చేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సీడీపీ ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది.

వివరాల్లోకి వెళితే, సాయి దుర్గా తేజ్ పుట్టినరోజును పురస్కరించుకుని ఆయన ఫ్యాన్స్ ఒక ఆకట్టుకునే పోస్టర్‌ను సీడీపీగా రూపొందించారు. వెండితెరపై ఆయనకున్న చార్మ్, క్లాస్, మాస్ అప్పీల్‌ను ప్రతిబింబించేలా ఈ పోస్టర్‌ను ఎంతో శ్రద్ధగా డిజైన్ చేశారు. ఈ సీడీపీని విడుదల చేసిన కొద్దిసేపటికే, అభిమానులు దానిని తమ సోషల్ మీడియా ఖాతాల ప్రొఫైల్ పిక్చర్‌గా మార్చుకుంటూ హీరోపై తమ ప్రేమను వ్యక్తం చేస్తున్నారు. దీంతో పాటు #HBDSaiDurghaTej అనే హ్యాష్‌ట్యాగ్‌ను జత చేస్తూ సాయి దుర్గా తేజ్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. ఫలితంగా ఈ హ్యాష్‌ట్యాగ్ సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లో నిలిచింది. నటనతో పాటు తన సేవా కార్యక్రమాలతో, ఎనర్జిటిక్ వ్యక్తిత్వంతో సాయి దుర్గా తేజ్ అభిమానుల మనసుల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారని పలువురు నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు.




# 'కె ర్యాంప్' మూవీ... టైటిల్ కు అర్థం ఇదేనా?

యంగ్ హీరో కిరణ్ అబ్బవరం నటించిన తాజా చిత్రం 'కె-ర్యాంప్' విడుదలకు సిద్ధమవుతోంది. అయితే, ఈ సినిమా టైటిల్‌పైనా, ట్రైలర్‌పైనా సోషల్ మీడియాలో జరుగుతున్న చర్చపై దర్శకుడు జైన్స్ నాని స్పష్టతనిచ్చారు. ఇది యువతను ఆకట్టుకుంటూనే, కుటుంబమంతా కలిసి చూడగలిగే చిత్రమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. దీపావళి సందర్భంగా అక్టోబర్ 18న ఈ సినిమా థియేటర్లలోకి రానుంది. మంగళవారం జరిగిన ఓ ఇంటర్వ్యూలో దర్శకుడు జైన్స్ నాని మాట్లాడుతూ, "కె-ర్యాంప్ అనే టైటిల్‌ను బూతు పదంగా అపోహ పడొద్దు. కథానాయకుడి పాత్ర పేరు కుమార్. అతని జీవితం కొన్ని ఇబ్బందుల్లో పడుతుంది. దాన్ని సూచిస్తూ 'ర్యాంప్' అనే పదం వాడాం. కథకు, హీరో క్యారెక్టర్‌కు సరిగ్గా సరిపోతుందని, ప్రేక్షకుల్లోకి వేగంగా వెళుతుందని భావించి ఈ టైటిల్ ఖరారు చేశాం" అని వివరించారు. ట్రైలర్‌లో కనిపించిన కొన్ని డైలాగులపై ఆయన స్పందిస్తూ, "ఏ సినిమాకైనా ముందుగా యువతను ఆకట్టుకోవాలి. అందుకే ట్రైలర్‌ను ఆ విధంగా కట్ చేశాం. యూత్‌కు సినిమా నచ్చితే, వారే తమ కుటుంబ సభ్యులను థియేటర్లకు తీసుకొస్తారు. ఇది కచ్చితంగా తల్లిదండ్రులు చూడాల్సిన సినిమా. బలమైన కథతో పాటు ఆకట్టుకునే సన్నివేశాలు ఉంటాయి. ముఖ్యంగా ఇంటర్వెల్ బ్లాక్ ప్రేక్షకులను ఆశ్చర్యపరుస్తుంది" అని తెలిపారు. హీరో కిరణ్ అబ్బవరంతో తన ప్రయాణం గురించి చెబుతూ, "కిరణ్‌తో ఏడాదిన్నర పాటు కలిసి పనిచేశాను. ఆయన బాడీ లాంగ్వేజ్‌కు తగ్గట్టుగా స్క్రిప్ట్‌లో మార్పులు చేశాం. కథ విషయంలో ఆయనెక్కడా జోక్యం చేసుకోలేదు, కేవలం సూచనలు మాత్రమే ఇచ్చారు. ఎక్కడా వృథా లేకుండా కేవలం 47 రోజుల్లోనే చిత్రీకరణ పూర్తి చేశాం" అని జైన్స్ నాని పేర్కొన్నారు. ఈ చిత్రాన్ని హాస్య మూవీస్, రుద్రాంశ్ సెల్యులాయిడ్




బ్యానర్లపై రాజేష్ దండా, శివ బొమ్మకు సంయుక్తంగా నిర్మిస్తున్నారు.

Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**